E-KABURU E-PAPER

# ఈ-కబురు

@ekaburu.com

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

(తేదీ) 23-06-2025 (వారం) సోమవారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



ఆరు రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.7,700 కోట్లు » 3లో

# అమెరికా మెరుపుదాడి.. ఖండించిన ప్రపంచదేశాలు

- ఇరాన్‌లోని ఫోర్డో, నతాంజ్ అణుకేంద్రాలపై బంకర్ బస్టర్ బాంబులేసిన ట్రంప్ సేన
- ఇస్ఫహాన్ అణుకేంద్రంపై టోమాహాక్ క్రూజ్ క్షిపణులతో దాడి
- చరిత్రచూడని స్థాయిలో ప్రతిదాడిచేస్తామన్న ఇరాన్
- ఇరాన్ యుద్ధం ఆపకుంటే మళ్లీ దాడిచేస్తామన్న ట్రంప్
- అమెరికా జోక్యంతో భగ్గుమన్న ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధాగ్ని
- అగ్రరాజ్య దాడిని ఖండించిన ప్రపంచదేశాలు
- ఇరాన్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ ఫోన్ సంభాషణ
- చమురు రవాణాను అడ్డుకుంటూ, హోర్ముజ్ జలసంధిని మూసేసేందుకు సిద్ధమైన ఇరాన్
- ప్రపంచం మీద వేలాడుతున్న పెట్రోధరల కత్తి
- సమరంలో పైచేయి కోసం రష్యా, చైనాల సాయానికి ఇరాన్ ప్రయత్నాలు
- పుతిన్‌తో ఇరాన్‌విదేశాంగ మంత్రి భేటీ

తరువాయి 2లో



ఈ కబురు,టెహ్రాన్/టెల్ అవీవ్/వాషింగ్టన్/న్యూఢిల్లీ/మాస్కో: పచ్చగడ్డి వేస్తే భగ్గున మండే శత్రుత్వంతో పరస్పర దాడులు చేసుకుంటున్న ఇరాన్, ఇజ్రాయెల్ మధ్యలోకి అగ్రరాజ్యం హఠాత్తుగా వచ్చి భీకరదాడులతో పశ్చిమాసియాలో యుద్ధజ్వాలలను మరింత ఎత్తుకు ఎగదోసింది. పర్వతగర్భంలో పటిష్టంగా, రహస్యంగా ఉన్న ఫోర్డో యురేనియం శుద్ధి కర్మాగారాన్ని బద్దలుకొట్టే లక్ష్యంతో అమెరికా యుద్ధవిమానాలు వేల కేజీల బరువైన అతిభారీ బాంబులతో విరుచుకుపడ్డాయి.

ఇరాన్ రాజధాని సమీప ఫోర్డో అణుకేంద్రంపై శనివారం అర్ధరాత్రిదాటాక గంటలకు జీబీయూ–57 ఏ/బీ మ్యాసివ్ ఆర్‌డ్‌నెన్స్ పెనిట్రేటర్(ఎంఓపీ) గైడెడ్ బాంబులను అమెరికా బీ–2ఏ స్పిరిట్ స్టెల్త్ బాంబర్ విమానాలు జారవిడిచాయి. ఈ బాంబులు 200 అడుగుల లోతుకు చొచ్చుకెళ్లి అక్కడి భూగర్భాన్ని బద్దలుకొట్టాయి. నతాంజ్ అణుకేంద్రంపైనా అమెరికా ఇవే బాంబులను వేసింది.

## నాన్ ట్యాక్స్ రెవెన్యూపై అధికారులు దృష్టిపెట్టాలి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

*నాన్ ట్యాక్స్ రెవెన్యూ పెంచడంపై అధికారులు దృష్టి సారించాలని ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ అండ్ క్యాపిటల్ సబ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.*



ఈ కబురు, హైదరాబాద్: నాన్ ట్యాక్స్ రెవెన్యూ రాబడులను పెంచడంపై అధికారులు దృష్టి సారించాలని ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ అండ్ క్యాపిటల్ సబ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఆదివారం సచివాలయంలో జరిగిన అసెట్స్ సబ్ కమిటీ మంత్రివర్గ ఉప సంఘం భేటీలో మంత్రులు, కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పథకాలను ఒక్కటి కూడా ఆపకుండా కొత్తగా రూ.33,600 కోట్ల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

తరువాయి 2లో

## రూ.500కు 'గ్యాస్‌బండ' రాయితీ ఏదీ?



» 2లో

## ఆ 6 డిమాండ్లు నెరవేర్చాలి.. మంత్రి సీతక్కకు హరీశ్‌రావు లేఖ

తెలంగాణ పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కకు మాజీ మంత్రి హరీశ్‌రావు లేఖ రాశారు.

ఈ కబురు,హైదరాబాద్: తెలంగాణ పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కకు మాజీ మంత్రి హరీశ్‌రావు లేఖ రాశారు. రాష్ట్రంలో గ్రామాల స్థితి, పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి దయనీయంగా మారిందని లేఖలో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీలకు ఇచ్చిన నిధులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శుల పనితీరు వల్ల తెలంగాణ గ్రామాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు.



తరువాయి 2లో

## హెజ్‌బొల్లా యూటర్న్.. ఇరాన్ ఆ ఒక్క ఆశ ఆవిరి!

ఇజ్రాయెల్ , అమెరికా వరుస దాడులతో ఉక్కిరిబిక్కిరవుతున్న ఇరాన్‌కు మరో చేదు వార్త. ఇన్నాళ్లూ ఆ దేశానికి నమ్మినబంటులా వ్యవహరించిన లెబనాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థ హెజ్‌బొల్లా యూటర్న్ తీసుకుంది.



తరువాయి 3లో

## ఇజ్రాయెల్,అమెరికా విరుచుకు పడుతున్న వేళ.. ఇరాన్‌కు ప్రధాని మోదీ ఫోన్ కాల్!



ఈ కబురు,ఢిల్లీ: ఇరాన్‌పై ఇజ్రాయెల్,అమెరికా దాడులకు తెగబడుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరు దేశాలు శాంతి నెలకొల్పేలా చర్చలు జరపాలంటూ భారత ప్రధాని మోదీ ఇరాన్ అధ్యక్షుడితో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్‌తో ఫోన్‌లో మాట్లాడారు.

ఈమేరకు ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో 'ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్‌తో నేను మాట్లాడాను. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా జరుపుతున్న దాడుల గురించి చర్చించాం. ఈ దాడులపై ఆందోళన వ్యక్తం చేశాం. ప్రాంతీయంగా శాంతి, భద్రత, స్థిరత్వాన్ని త్వరగా పునరుద్ధరించడానికి, తక్షణ ఉద్రిక్తతలను తగ్గించడం, శాంతి చర్చలు జరపాలని చెప్పినట్లు ' పేర్కొన్నారు.

సుదీర్ఘకాలం నుంచి ఇరాన్‌తో పాటు ఇరాన్ మద్దతిస్తున్న హమాస్, హెజ్‌బొల్లా వంటి మిలిటెంట్లు గ్రూపులు ఇజ్రాయెల్‌పై దాడులకు తెగబడుతున్నాయి. ఈ దాడులు తన భద్రతకు ముప్పుగా భావిస్తోంది. అందుకే ఇజ్రాయెల్ హమాస్, హెజ్‌బొల్లాతో పాటు ఇరాన్‌పై దాడుల్ని తీవ్రతరం చేసింది.

**ఇరాన్‌పై అమెరికా ఎందుకు దాడులు చేస్తోంది?**

ఈ ఇరు దేశాల యుద్ధంలో ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికా ప్రత్యక్షంగా రంగంలోకి దిగింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలతో అమెరికా సైన్యం శనివారం (జూన్ 21, 2025న) ఇరాన్‌లోని మూడు ప్రధాన అణు కేంద్రాలపై వైమానిక దాడులు చేసింది. ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ అనే అణు కేంద్రాలపై B-2 స్పిరిట్ బాంబర్లతో భారీ బాంబుల వర్షం కురిపించింది. ట్రంప్ సైతం ఈ దాడి విజయవంతమైందని పేర్కొన్నారు.

ఈ దాడి ద్వారా అమెరికా అధికారికంగా యుద్ధంలోకి దిగినట్టయింది. ఇరాన్ అణు ఆయుధాలు తయారు చేయకుండా అడ్డుకోవడమే ప్రధాన ఉద్దేశమని ట్రంప్ తెలిపారు. అయితే, ఈ చర్యపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఇది యుద్ధాన్ని మరింత పెంచుతుందా లేక శాంతికి దారి తీస్తుందా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇది మూడో ప్రపంచ యుద్ధానికి నాంది కావొచ్చని పలువురు నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తరువాయి 2లో

## రేపు తెలంగాణ కేబినెట్ సమావేశం.. చర్చంతా దానిచుట్టేనా?



ఈ కబురు:తెలంగాణ కేబినెట్ సమావేశంరేపు మధ్యాహ్నం 2 గంటలకు జరగనుంది. సీఎం రేవంత్ రెడ్డిఅధ్యక్షతన సచివాలయంలో జరగనున్న ఈ భేటీలో పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ముఖ్యంగా ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్టుపై ఈ సమావేశంలో ప్రధాన చర్చ జరగనున్నట్టు సమాచారం. ఈ కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని బట్టి ఏపీని చర్చలకు ఆహ్వానించనుంది తెలంగాణ సర్కార్. అలాగే స్థానిక ఎన్నికలపై కూడా ఈ భేటీలో చర్చించి, ప్రకటన చేయనున్నారని తెలుస్తోంది. ఎన్నికల షెడ్యూల్, రిజర్వేషన్లు, ముందస్తు సన్నాహాలపై దృష్టి సారించనున్నారు.

తరువాయి 2లో

## చరిత్ర సృష్టించిన జస్ప్రీత్ బుమ్రా.. వసీం అక్రమ్ రికార్డు బద్దలు

» 6లో



## కోడింగ్ పోరులో కంపెనీలు..

» 4లో



## ఆ ఛాన్స్ నాకెక్కడ వస్తుంది? దక్క దనుకున్నదే దక్కింది!

» 5లో



## రాహుల్‌కు 'మేకిన్ ఇండియా' అంటే ఏంటో తెలియదు: సీఎం ఫడణవీస్



తరువాయి 2లో

## బ్లాక్ మ్యాజిక్ చేయించి ఖతం చేస్తా...



తరువాయి 2లో

ఈ-కబురు
23- 06 -2025
సోమవారం
e-kaburu.com



మొదటి పేజీ తరువాయి

# అమెరికా మెరుపుదాడి.. ఖండించిన ప్రపంచదేశాలు



ఇరాన్ రాజధాని సమీప ఫోర్డో అణుకేంద్రంపై శనివారం అర్ధరాత్రిదాటాక గంటలకు జీబీయూ-57 ఏ/బీ మ్యాసివ్ ఆర్డ్‌నెన్స్ పెనిట్రేటర్(ఎంఓపీ) గైడెడ్ బాంబులను అమెరికా బీ-2ఏ స్పిరిట్ స్టెల్త్ బాంబర్ విమానాలు జారవిడిచాయి. ఈ బాంబులు 200 అడుగుల లోతుకు చొచ్చుకెళ్లి అక్కడి భూగర్భాన్ని బద్ధలుకొట్టాయి. నతాంజ్ అణుకేంద్రంపైనా అమెరికా ఇవే బాంబులను వేసింది. మొత్తంగా 14 జీబీయూ బాంబులను ఉపయోగించినట్లు అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్, జనరల్ డేనియల్ కెయిన్ వెల్లడించారు.

ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్..

శనివారం అర్ధరాత్రిదాటగానే 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్'పేరిట ఈ దాడులను చేసింది. అమెరికాలోని మిస్సోరీలోని వైట్‌హ్యాన్ వైమానిక స్థావరం నుంచి ఆరు బీ-2ఏ విమానాల దండు దండయాత్ర మొదలైంది. ఏకధాటిగా 37 గంటలపాటు ప్రయాణించి, మార్గమధ్యంలో గాల్లోనే ఇంధనాన్ని నింపుకుంటూ 11,400 కిలోమీటర్లు ప్రయాణించిమరీ ఫోర్డో, నతాంజ్ అణుకేంద్రాలపై ఒక్కోటి దాదాపు 14,000కేజీల బరువుండే 14 బంకర్ బస్టర్ బాంబులను పడేశాయి. ఆ తర్వాత ఇస్ఫహాన్ అణుకేంద్రంపై అమెరికా జలాంతర్గామి 30 టోమాహాక్ క్రూజ్ క్షిపణులను ప్రయోగించింది. ఈ మూడు అణుకేంద్రాలపై 75 దాకా గైడెడ్ క్షిపణులను ప్రయోగించి విధ్వంసం సృష్టించింది. మొత్తంగా 125 విమానాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. కొన్ని విమానాలు దాడిచేయగా మిగతావి శత్రుసేనలను తికమక పెట్టేందుకు వేర్వేరు దిశల్లో చక్కర్లు కొట్టాయి. మెరుపువేగంతో దాడులుచేసి తిరిగి తమతమ స్థావరాలకు చేరుకున్నాయి. యుద్ధ, రవాణా, ఇంధన విమానాలు ఈ 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్'లో పాల్గొన్నాయి. అమెరికా దాడుల్లో అణుకేంద్రాల్లో మౌలికవసతులు ఏ స్థాయిలో నాశనమయ్యాయో ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. అయితే పర్వతం పైభాగంలో ఆరు భారీ రంధ్రాలు పడ్డట్లు తాజాగా తీసిన 'ప్లానెట్ ల్యాబ్స్ పీబీసీ'ఉపగ్రహ ఫొటోల్లో కనిపించింది.

అయితే అణుబాంబు తయారీని అడ్డుకునేందుకు బాంబులేశామని, ఇరాన్‌లో యుద్ధాన్ని ఎగదోసి, ప్రస్తుత ప్రభుత్వాన్ని పడగొట్టే ఉద్దేశ్యం తమకు లేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ స్పష్టంచేశారు. అయితే అణుబాంబు తయారీ సామర్థ్యాన్ని ఇరాన్ సంతరించుకోవద్దనే లక్ష్యంతోనే తాము యుద్ధంలో పాల్గొన్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమ సైనికచర్యను సమర్థించుకున్నారు. తమపై ప్రతిదాడి చేస్తే మిగతా లక్ష్యాలపై దాడులు తప్పవని ఇరాన్‌ను హెచ్చరించారు. అయితే దాడుల తర్వాత ఆయా అణుకేంద్రాల నుంచి ఎలాంటి అణుధార్మికత వెల్లడైన ఛాయలు కనిపించలేదని అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీ స్పష్టంచేసింది. దాడికి ముందే అక్కడి నుంచి యురేనియం నిల్వలను తరలించినట్లు ఇరాన్ అధికారులు వెల్లడించారు.

ఊహించనిస్థాయిలో దెబ్బకొడతాం: అబ్బాస్

ఓవైపు అణు మధ్యవర్తిత్వం కోసం స్వాగతం పలుకుతూ మరోవైపు సమరాగ్నిని రాజేస్తున్న అగ్రరాజ్యాన్ని ఊరికే వదిలిపెట్టబోమని ఇరాన్ ప్రతిజ్ఞచేసింది. చరిత్రలో ఎన్నడూలేని స్థాయిలో దాడులుచేసి బదులు తీర్చుకుంటామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ప్రకటించారు. ఇస్తాంబుల్‌లో జరుగుతున్న ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోపరేషన్ సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన అబ్బాస్ ఆదివారం మీడియాతో మాట్లాడారు. "దౌత్యనీతిని కాలరాస్తూ అమెరికా మాపై దాడులకు తెగబడింది. మేం దౌత్యాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టి దేశ రక్షణ కోసం భీకరపోరు చేయాల్సిన తక్షణావసరమిది. దుస్సాహసంతో దారుణంగా దాడులు చేసిన యుద్ధోన్మాద అమెరికా తదుపరి తీవ్ర పర్యావసానాలకు బాధ్యతవహించాల్సి ఉంటుంది. అమెరికా చర్యలకు ఇరాన్ తన సైన్యంతో బదులుతీర్చుకుంటుంది. దేశ భద్రత, జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు ఇరాన్ పాటుపడుతుంది"అని అబ్బాస్ అన్నారు. మరోవైపు తమపై దాడిచేసిన ఇజ్రాయెల్‌పైనా ఇరాన్ ఆదివారం మిస్సైళ్లను ప్రయోగించింది. తన అమ్ములపొదిలోని మధ్యస్థ శ్రేణి ఖుర్రమ్‌షహర్-4 క్షిపణిను సైతం ఇరాన్ ప్రయోగించింది. ఇది ఒకేసారి 1,500 కేజీల బరువైన వేర్వేరు వార్‌హెడ్లను ఏకంగా 2,000 కిలోమీటర్లదాకా మోసుకెళ్లగలదు. ఈ క్షిపణిని ఈ యుద్ధంలో వాడటం ఇదే తొలిసారి అని తెలుస్తోంది.

దాడులను పొగిడిన ఇజ్రాయెల్

ఇరాన్‌పై అమెరికా దాడి చేయడాన్ని ఇజ్రాయెల్ స్వాగతించింది. ఇదొక అద్భుత, సాహసోపేత, చరిత్రాత్మక ఘటనగా అభివర్ణించింది. ఈ మేరకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ, అధ్యక్షుడు ఇసాక్ హెర్జోగ్ మీడియాతో మాట్లాడారు. "దాడులు చేయాలని కోరాం. కానీ అమెరికా నిర్ణయం ముందస్తుగా మాకు తెలీదు. ఇదొక చారిత్రక నిర్ణయం.

అమెరికా నేరుగా దాడులు చేస్తున్నందున ఇక మేం దాడులు చేయబోమని అనుకోవద్దు. ఇరాన్ మా భూభాగాలపై క్షిపణులు వేస్తోంది. మేం వాటికి బదులు చెప్పాలి"అని ఇసాక్ అన్నారు. ఆదివారం సైతం ఇరాన్‌లోని డజనుకుపైగా మిలటరీ స్థావరాలపై దాడులుచేశామని చెప్పారు. అయితే ఆస్పత్రులు, మెడికల్ సెంటర్లపై ఇజ్రాయెల్ దాడులు చేస్తోందని ఇరాన్ ఆరోపించింది. ఆదివారం నాటికి ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటిదాకా ఇరాన్‌లో 865 మందిదాకా చనిపోయారని, 3,396 మంది గాయపడ్డారని వాషింగ్టన్ కేంద్రంగా పనిచేసే 'హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్స్'సంస్థ ప్రకటించింది. మరోవైపు ఇరాన్ సుప్రీంనేత అయతొల్లా అలీ ఖమేనీని అత్యంత సురక్షిత బంకర్‌కు తరలించినట్లు తెలుస్తోంది. తమ దేశంలో 24 మంది చనిపోయారని, వేయి మంది గాయపడ్డారని ఇజ్రాయెల్ పాత లెక్కలనే చెబుతోంది

మద్దతు కూడగట్టే పనిలో ఇరాన్

ఇరాన్‌పై దాడులను చైనా, రష్యా తీవ్రంగా ఖండించాయి. దాడుల తర్వాత ఇరాన్‌కు ప్రపంచదేశాల నుంచి సైనిక సాయం పెరుగుతుందని రష్యా వ్యాఖ్యానించింది. ఈ మేరకు రష్యా మాజీ అధ్యక్షుడు, దేశ భద్రతామండలి అధ్యక్షుడు దిమిత్రీ మెద్వదెవ్ 'ఎక్స్' లో ఒక పోస్ట్ పెట్టారు. "దాడుల కారణంగా ఆ అణుకేంద్రాలు పెద్దగా దెబ్బతినలేదు.

పైగా ఇరాన్‌కు బయటి మద్దతు పెరుగుతోంది. అణువార్‌హెడ్‌లు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి"అని అన్నారు. మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మంతనాలు జరిపేందుకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ ఆదివారం మాస్కోకు వెళ్లారు. భేటీ వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

జలసంధి దిగ్బంధం!!

ప్రపంచ చమురు జీవనాడికి పేరొందిన హోర్ముజ్ జలసంధిని మూసేస్తామని ఇరాన్ బెదిరించింది. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయానికి ఇరాన్ పార్లమెంట్ ఆమోదం తెలిపింది. అయితే జాతీయ ప్రయోజనాలపై కీలక నిర్ణయాలు తీసుకునే 'సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్'ఇంకా దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అది కూడా ఆమోదిస్తే జలసంధి ద్వారా ముడి చమురు, సహజవాయువు రవాణా నౌకల రాకపోకలు స్తంభించిపోనున్నాయి. దాంతో ఇంధన కొరత ఎక్కువై, గిరాకీ పెరిగి, పెట్రో ధరలు మరింత అధికంకానున్నాయి. భారత్‌పై దీని ప్రభావం తీవ్రంగా ఉండే ప్రమాదముంది. మరోవైపు, అమెరికా జోక్యం, బాంబు దాడులతో పశ్చిమాసియా ఉద్రిక్తతలు నెలకొనడంతో ఆదివారం ఇరాన్ అధ్యక్షుడు మసూద్‌తో భారత ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ఉద్రిక్తతలపై మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. చర్చలు, దౌత్యం ద్వారానే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ వివరాలను మోదీ తన 'ఎక్స్'ఖాతాలో వెల్లడించారు.

## రాహుల్‌కు 'మేకిన్ ఇండియా' అంటే ఏంటో తెలియదు: సీఎం ఫడణవీస్



**ఈ కబురు,ముంబయి: 'మేకిన్ ఇండియా' కాస్తా 'అసెంబ్లింగ్ ఇండియా'గా మారిందంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన పోస్టుపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ మండిపడ్డారు. రాహుల్‌కు మేకిన్ ఇండియా అంటే ఏమిటో తెలియదన్నారు. అంతేకాకుండా మన దేశంలో ఏం తయారవుతుందో కూడా ఆయనకు తెలియదని ఆక్షేపించారు. ముంబయిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. యూపీఏ ప్రభుత్వ హయాంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 11వ స్థానంలో ఉండేదని, ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక పదేళ్లలో దేశాన్ని ఐదో ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దారని కూడా ఆయనకు తెలియకపోవచ్చని విమర్శించారు. రాబోయే రెండేళ్లలో దేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అవుతుందని తెలిపారు. రాహుల్ కొంత హోం వర్క్ చేయాలని హితవు పలికారు.**

**ప్రధాని మోదీ నినాదాలివ్వడంలోనే ఆరితేరారని, దేశ సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. 'మేకిన్ ఇండియా' నినాదంతో మోదీ ఊదరగొడుతున్నా దేశంలో ఉత్పాదకత కనిష్ఠ స్థాయికి పడిపోయిందని, నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. 'మేకిన్ ఇండియా' కాస్తా 'అసెంబ్లింగ్ ఇన్ ఇండియా'గా మారిందని ధ్వజమెత్తారు. దిల్లీలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ మార్కెట్ 'నెహ్రూ ప్లేస్'లో తాజాగా పర్యటించిన రాహుల్.. అక్కడ పనిచేసే టెక్నీషియన్లతో ముచ్చటించిన వీడియోను ఆయన షేర్ చేసుకున్నారు.**

మొదటి పేజీ తరువాయి

## నాన్ ట్యాక్స్ రెవెన్యూపై అధికారులు దృష్టిపెట్టాలి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

"అధికారంలోకి వచ్చిన 202324 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి ఓఆర్ఆర్, ఎక్సైజ్ ఆదాయాలు రాకుండా పోయాయి. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ కానుక, మహాలక్ష్మి, ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్లు సహా పలు కొత్త పథకాలను ప్రజలకు అందిస్తున్నాం. బడ్జెట్ నిధులు కొన్ని శాఖలు అధికంగా.. మరికొన్ని శాఖలకు తక్కువగా అందుతున్నాయి. బడ్జెట్‌లో అన్ని శాఖలకు సమానంగా పంచాలి. శాఖల మధ్య ఖర్చు అంతరాలను తగ్గించి.. అన్నింటినీ ఒకే స్థాయిలోకి తీసుకురావాలి.

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన ప్రాజెక్టుల ప్రాముఖ్యతను అనుసరించి వెంటనే పూర్తి చేయాలి. రాష్ట్ర అవసరాలు, ప్రాముఖ్యతల మేరకు బడ్జెట్ నిధులు ఖర్చు చేయాలి. రెవెన్యూ తీసుకువచ్చే శాఖలు, విభాగాలపై దృష్టి సారించాలి. పబ్లిక్ ఇంట్రెస్ట్, అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రజాప్రభుత్వం ఆలోచనల మేరకు అందరూ పనిచేయాలి. అన్ని శాఖలు సమానంగా అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సంపూర్ణ స్థాయిలో ముందుకు వెళ్తుంది. రాబోయే పది రోజుల్లో రేషనలైజేషన్ పూర్తి చేసి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలి"అని అధికారులకు భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు.



## ఇజ్రాయెల్,అమెరికా విరుచుకు పడుతున్న వేళ.. ఇరాన్‌కు ప్రధాని మోదీ ఫోన్ కాల్!



ఈ కబురు,ఢిల్లీ: ఇరాన్‌పై ఇజ్రాయెల్,అమెరికా దాడులకు తెగబడుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరు దేశాలు శాంతి నెలకొల్పేలా చర్చలు జరపాలంటూ భారత ప్రధాని మోదీ ఇరాన్ అధ్యక్షుడితో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈమేరకు ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో 'ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్‌తో నేను మాట్లాడాను. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా జరుపుతున్న దాడుల గురించి చర్చించాం. ఈ దాడులపై ఆందోళన వ్యక్తం చేశాం. ప్రాంతీయంగా శాంతి, భద్రత, స్థిరత్వాన్ని త్వరగా పునరుద్ధరించడానికి, తక్షణ ఉద్రిక్తతలను తగ్గించడం, శాంతి చర్చలు జరపాలని చెప్పినట్లు ' పేర్కొన్నారు. సుదీర్ఘకాలం నుంచి ఇరాన్‌తో పాటు ఇరాన్ మద్దతిస్తున్న హమాస్, హెజ్‌బొల్లా వంటి మిలిటెంట్లు గ్రూపులు ఇజ్రాయెల్‌పై దాడులకు తెగబడుతున్నాయి. ఈ దాడులు తన భద్రతకు ముప్పుగా భావిస్తోంది. అందుకే ఇజ్రాయెల్ హమాస్, హెజ్‌బొల్లాతో పాటు ఇరాన్‌పై దాడుల్ని తీవ్రతరం చేసింది.

ఇరాన్‌పై అమెరికా ఎందుకు దాడులు చేస్తోంది?

ఈ ఇరు దేశాల యుద్ధంలో ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికా ప్రత్యక్షంగా రంగంలోకి దిగింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలతో అమెరికా సైన్యం శనివారం (జూన్ 21, 2025న) ఇరాన్‌లోని మూడు ప్రధాన అణు కేంద్రాలపై వైమానిక దాడులు చేసింది. ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ అనే అణు కేంద్రాలపై B2 స్పిరిట్ బాంబర్లతో భారీ బాంబుల వర్షం కురిపించింది. ట్రంప్ సైతం ఈ దాడి విజయవంతమైందని పేర్కొన్నారు.

ఈ దాడి ద్వారా అమెరికా అధికారికంగా యుద్ధంలోకి దిగినట్టయింది. ఇరాన్ అణు ఆయుధాలు తయారు చేయకుండా అడ్డుకోవడమే ప్రధాన ఉద్దేశమని ట్రంప్ తెలిపారు. అయితే, ఈ చర్యపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఇది యుద్ధాన్ని మరింత పెంచుతుందా లేక శాంతికి దారి తీస్తుందా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇది మూడో ప్రపంచ యుద్ధానికి నాంది కావొచ్చని పలువురు నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధానికి కారణం

ఇరాన్ ప్రధానంగా హమాస్ (పాలస్తీనా), హెజ్బొల్లా (లెబనాన్) వంటి మిలిటెంట్ గ్రూపులకు ఆర్థిక సహాయం, ఆయుధాలు, శిక్షణ అందిస్తోంది. ఈ శిక్షణను ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ)లోని ఖుద్స్ ఫోర్స్ అనే విభాగం నిర్వహిస్తోంది.

హమాస్: ఇజ్రాయెల్‌పై అక్టోబర్ 7,2023న జరిగిన దాడికి ముందు, హమాస్ మిలిటెంట్లు ఇరాన్‌లో శిక్షణ పొందినట్లు ఇజ్రాయెల్ ఆరోపించింది. వీరికి డబ్బు,ఆయుధాలు,సాంకేతిక సహాయం కూడా అందించినట్లు ఆరోపించింది.

హెజ్ బొల్లా: ఇది లెబనాన్‌లో ఉన్న షియా మిలిటెంట్ గ్రూప్. దీనికి ఇరాన్ మద్దతు ఇస్తుంది. హెజ్ బొల్లాకు ఆయుధాలు, శిక్షణతో పాటు వ్యూహాత్మక సలహాలు సూచనలు ఇస్తోంది.

అందుకు హెజ్‌బొల్లా, హమాస్‌తో పాటు ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడుల్ని తీవ్రతరం చేసింది. హెజ్‌బొల్లా ,హమాస్ గ్రూపుల్ని నిర్వీర్యం చేసింది. ఆ రెండు గ్రూపులకు కీలకంగా వ్యవహరిస్తున్న టాప్ కమాండర్లను హతమార్చింది. ఇప్పుడు ఇరాన్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది.

మొదటి పేజీ తరువాయి

## ఆ 6 డిమాండ్లు నెరవేర్చాలి.. మంత్రి సీతక్కకు హరీశ్‌రావు లేఖ

ఈ కబురు,హైదరాబాద్: తెలంగాణ పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కకు మాజీ మంత్రి హరీశ్‌రావు లేఖ రాశారు. రాష్ట్రంలో గ్రామాల స్థితి, పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి దయనీయంగా మారిందని లేఖలో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీలకు ఇచ్చిన నిధులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శుల పనితీరు వల్ల తెలంగాణ గ్రామాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు.

కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిధులు రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు తమ సొంత నిధులు ఖర్చు చేస్తున్నారని, ఆ బిల్లులు రాక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. మాజీ సర్పంచులకు సైతం బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల నోటిఫికేషన్ వస్తే.. బిల్లులు రావడం మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున త్వరగా విడుదల చేయాలని కోరారు. ఈ మేరకు ఆరు డిమాండ్లను హరీశ్‌రావు తన లేఖలో ప్రస్తావించారు.

గ్రామ పంచాయతీలకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని, గతంలో చేసిన పనులకు మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు. అభయహస్తం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి, పారిశుద్ధ్యం పెంపొందించాలని పేర్కొన్నారు. గత మూడు నెలలుగా పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే వారికి వేతనాలు చెల్లించాలన్నారు. గతేడాది నవంబర్‌లో నిర్వహించిన ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇప్పటి వరకు వేతనాలు చెల్లించకపోవడం శోచనీయమని, వెంటనే వారి వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## రేపు తెలంగాణ కేబినెట్ సమావేశం.. చర్చంతా దానిచుట్టేనా?



ఈ కబురు:తెలంగాణ కేబినెట్ సమావేశం రేపు మధ్యాహ్నం 2 గంటలకు జరగనుంది. సీఎం రేవంత్ రెడ్డిఅధ్యక్షతన సచివాలయంలో జరగనున్న ఈ భేటీలో పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ముఖ్యంగా ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్టుపై ఈ సమావేశంలో ప్రధాన చర్చ జరగనున్నట్టు సమాచారం. ఈ కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని బట్టి ఏపీని చర్చలకు ఆహ్వానించనుంది తెలంగాణ సర్కార్. అలాగే స్థానిక ఎన్నికలపై కూడా ఈ భేటీలో చర్చించి, ప్రకటన చేయనున్నారని తెలుస్తోంది. ఎన్నికల షెడ్యూల్, రిజర్వేషన్లు, ముందస్తు సన్నాహాలపై దృష్టి సారించనున్నారు.

అదే విధంగా.. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం, ఇతర సంక్షేమ కార్యక్రమాల కోసం నిధుల సమీకరణ, అమలు విధానాలపై చర్చ జరగనుంది. ఈ పథకాలకు సంబంధించిన ఆర్థిక కేటాయింపులు, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలను సమీక్షించే అవకాశం ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, కొత్త రెవెన్యూ చట్టం, ధరణిపోర్టల్ అమలు, మెట్రో రైల్ ఫేజ్2 ప్రాజెక్టు, కుల గణన నివేదిక ఆమోదం వంటి ఇతర అంశాలపై కూడా చర్చించే అవకాశం ఉందని సమాచారం. కాగా ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరవ్వాలని అన్ని విభాగాల అధిపతులకు ఇప్పటికే సీఎస్ ఆదేశాలు జారీ చేశారు.

## రూ.500కు గ్యాస్‌బండ' రాయితీ ఏదీ?



**'మహాలక్ష్మి' పథకంలో భాగమైన 'రూ.500కు గ్యాస్ సిలిండర్' రాయితీ విడుదలలో జాప్యం నెలకొంది. మూడు నెలలుగా ఈ రాయితీ జమ కావడంలేదు.**

**ఈ కబురు,'మహాలక్ష్మి' పథకంలో భాగమైన 'రూ.500కు గ్యాస్ సిలిండర్' రాయితీ విడుదలలో జాప్యం నెలకొంది. మూడు నెలలుగా ఈ రాయితీ జమ కావడంలేదు. దీనికింద మొత్తం రూ.150-180 కోట్ల వరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం రూ.915గా ఉంది. మహాలక్ష్మి పథకం లబ్ధిదారులు ఆ మొత్తం చెల్లించి గ్యాస్ తీసుకుంటుండగా.. ఆ తర్వాత రెండు మూడు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ.375 సబ్సిడీ అందజేస్తోంది. కేంద్ర రాయితీ రూ.40 కూడా కలిపి లబ్ధిదారులు సిలిండర్‌కు పెట్టే ఖర్చు రూ.500 అవుతుంది. ఇలా జమ అయిన రూ.415 రాయితీకి రూ.500 కలిపి తర్వాత సిలిండర్ తీసుకుంటున్నారు. మూడు నెలలుగా రాష్ట్ర సబ్సిడీ జమ నిలిచిపోవడంతో మొత్తం చేతి డబ్బులే ఖర్చుచేయాల్సి వస్తోందని వినియోగదారులు వాపోతున్నారు.**

**రాష్ట్రవ్యాప్తంగా 1.20 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. రేషన్‌కార్డుల ఆధారంగా గ్యాస్ రాయితీకి 39.57 లక్షల మంది అర్హులుగా తేలారు. ఏడాదికి రాయితీ ఇవ్వాల్సిన సిలిండర్ల సంఖ్య రెండు కోట్లకుపైగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు. మొత్తం సబ్సిడీ కింద రూ.855.22 కోట్లు ఇవ్వాల్సి ఉంటుందని అంచనా వేసి.. ఆ మేరకు నిధుల్ని రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించారు. ప్రతి నెలా దాదాపు రూ.80 కోట్లు జమ చేస్తుండగా వినియోగదారులకు వెంటవెంటనే రాయితీ పడేది. మూడు నెలలుగా ఈ నిధులు విడుదల కావడం లేదు. కొంత ఆలస్యమైనా గ్యాస్ రాయితీ చెల్లింపులు జరుగుతాయని పౌరసరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు.**

# ఎట్టకేలకు చందానగర్ శ్రీదేవి థియేటర్ రహదారికి మోక్షం



చందానగర్ - అమీన్ పూర్ రహదారి



శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ మంజులా రఘునాథ్

**రూ. 45 కోట్ల వ్యయంతో విస్తరణ, అభివృద్ధి**

**ఈ నెల 25న మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా శంకుస్థాపన**

**ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ**

ఈకబురు, శేరిలింగంపల్లి : చందానగర్ శ్రీదేవి థియేటర్ రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించనుంది. చందానగర్ నుంచి శ్రీదేవి థియేటర్ మీదుగా అమీన్ పూర్ వరకు ఉన్న ఇరుకైన రహదారితో స్థానికులు దశాబ్దాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. ఈ రహదారి విస్తరణ కోసం ఎన్నో ఏళ్లుగా స్థానికులు ఎదురుచూస్తుండగా.. ప్రజాప్రతినిధులు సైతం పలుమార్లు హామీలు ఇచ్చినా రహదారి మాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. ముఖ్యంగా చందానగర్ శ్రీదేవి థియేటర్ రహదారికి ఆనుకొని గత దశాబ్ద కాలంలో ఎన్నో కొత్త కాలనీలు పుట్టుకు వచ్చాయి. ఇటు శేరిలింగంపల్లి మండల పరిధిలో.. అటు అమీన్ పూర్ పరిధిలో కొత్త కాలనీలు పుట్టుకు రావడం, అదే స్థాయిలో జనాభా రెండింతలు అయింది. జాతీయ రహదారి నుంచి అమీన్ పూర్ గ్రామానికి చుట్టుపక్కల కాలనీలకు లింక్ అయిన ఏకైక ప్రధాన రహదారి శ్రీదేవి థియేటర్ రోడ్డు కావడంతో నిత్యం ఈ రోడ్డుపై ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో వేల కొద్ది వాహనాలు ప్రయాణిస్తుండడంతో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇరుకైన రహదారి కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సమస్యాత్మకంగా మారిన ఈ రహదారి విస్తరణ కోసం స్థానికులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారు. గతంలో ఈ రహదారి విస్తరణ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయడంతో పాటు పలు ఆక్రమణలను తొలగించినా పూర్తిస్థాయి విస్తరణకు నోచుకోలేదు. ప్రతి ఎన్నికలకు ముందు ప్రజా ప్రతినిధులు శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ హామీ ఇవ్వడం పరిపాటిగా మారింది. కాగా ఎట్టకేలకు ఈ రహదారి విస్తరణకు మోక్షం లభించింది. శ్రీదేవి థియేటర్ రోడ్డు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 45 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ నెల 25వ తేదీన తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ చేతుల మీదుగా శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ రహదారి పనులకు శంకుస్థాపన చేపడుతున్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లను ఆదివారం ఎమ్మెల్యే గాంధీ, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో చర్చించిన ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన కార్యక్రమం, విస్తరణ పనులపై చర్చలు జరిపారు. శ్రీదేవి థియేటర్ రోడ్డు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి స్థానికులకు అందుబాటులోకి తీసుకువస్తామని, దశాబ్దాల స్థానికుల సమస్యలను దూరం చేస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. అన్ని హంగులతో రహదారిని అభివృద్ధి చేస్తామని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విస్తరణ చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘుపతి రెడ్డి, నాగిరెడ్డి, మహిపాల్, ప్రసాద్, సందీప్ రెడ్డి , కాలనీల అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# చందానగర్ - అమీన్ పూర్ రహదారి కోసం బీఆర్ఎస్ ఆందోళన




బీఆర్ఎస్ నాయకులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న సాయిబాబా

**ప్రజా సమస్యలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం : కొమిరిశెట్టి సాయిబాబా**

ఈకబురు, శేరిలింగంపల్లి : చందానగర్ నుంచి అమీన్ పూర్ వెళ్లే రహదారిని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ ఆందోళన చేపట్టింది. చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పారునంది శ్రీకాంత్ ఆధ్వర్యంలో శ్రీదేవి థియేటర్ రహదారిపై నిర్వహించిన ర్యాలీకి శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలు పట్టకుండా వ్యవహరిస్తుందన్నారు. కేవలం ప్రచార ఆర్భాటాలకు పోతూ.. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి కాలం వెల్లదీస్తుందని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసిన రహదారికి తిరిగి తాజాగా శంకుస్థాపన పేరుతో ప్రచార ఆర్భాటం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చందానగర్ నుంచి అమీన్పూర్ కు వెళ్లే రహదారి గుంతలమయంగా మారిందని, రహదారి విస్తరణ చేపట్టకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాపోయారు. స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి రహదారిని అభివృద్ధి చేయాలని, స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను దూరం చేయాలని డిమాండ్ చేశారు. పరనంది శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మిద్దెల మల్లారెడ్డి, రవి యాదవ్, సతీష్ రావు, వాలా హరీష్ రావు, కిరణ్ యాదవ్, గోపరాజు శ్రీనివాస్ రావు, రామకృష్ణ గౌడ్, ఎండీ సలీమ్, మల్లేష్ యాదవ్, దొంతి చిన్న, ఎండీ అప్సర్, ఉపేందర్, రవి తేజ, మనోహర్ రెడ్డి, బాబు మోహన్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన సదస్సు



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




సదస్సులో ప్రసంగిస్తున్న డాక్టర్ రఘురాం

**ప్రారంభించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**

**ప్రతి నాలుగు నిమిషాలకు ఒక కొత్త రొమ్ము క్యాన్సర్ కేసు : డాక్టర్ రఘురాం**

ఈకబురు, శేరిలింగంపల్లి : మహిళల రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తూ గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం శాంతి సరోవర్ లో సదస్సును నిర్వహించారు. కిమ్స్ఉషాలక్ష్మి బ్రెస్ట్ డిసీజ్ సెంటర్ వ్యవస్థాపక డైరెక్టర్, ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పి. రఘురాం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. "రొమ్ము క్యాన్సర్ ఏబిసిఎస్ ప్రతి మహిళ తెలుసుకోవలసిన విషయాలు" అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ మార్చి 2025లో మౌంట్ అబూలోని బ్రహ్మ కుమారీస్ ప్రపంచ ప్రధాన కేంద్రంలో ఆన్‌సైట్ మరియు ఆన్‌లైన్‌లో 'అత్యధిక సంఖ్యలో రొమ్ము క్యాన్సర్ అవగాహన తరగతులు' నిర్వహించిన డాక్టర్ రఘురాం రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించడం గొప్ప విషయమని అన్నారు. గత ఐదేళ్లుగా అక్టోబర్ నెలలో తెలంగాణ రాజ్‌భవన్‌ను గులాబీ రంగులో వెలుగులు వెలిగించి అవగాహన కల్పిస్తున్న డా. రఘురాం సేవలు అభినందనీయం అని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో సైతం అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన డాక్టర్ రఘురాం విధేయత, సంకల్పం నిజంగా ఆదర్శప్రాయమైనవని అన్నారు. డాక్టర్ రఘురాం మాట్లాడుతూ ప్రతి నాలుగు నిమిషాలకు ఒక కొత్త రొమ్ము క్యాన్సర్ కేసు వెలుగు చూస్తుందని అన్నారు. ప్రతి ఎనిమిదో నిమిషానికి ఒక మరణం జరుగుతోందని తెలిపారు. దేశంలో ప్రతి సంవత్సరం 2 లక్షల కొత్త కేసులు, 1 లక్ష మరణాలు నమోదవుతున్నాయని చెప్పారు. భారతదేశంలో అవగాహన లోపం, స్క్రీనింగ్ లేకపోవడం కారణంగా 60 శాతం కేసులు చివరి దశల్లోనే గుర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 4050 సంవత్సరాల తక్కువ వయస్సు లోనే రొమ్ము క్యాన్సర్ కు గురవుతున్నారని అన్నారు. 40 ఏళ్లు దాటిన మహిళలు ప్రతి సంవత్సరం మామోగ్రామ్ పరీక్ష చేయించుకోవాలని పిలుపునిచ్చారు. క్యాన్సర్‌ను విజయవంతంగా జయించిన శాంతిసరోవర్ డైరెక్టర్ బి.కే. కుల్దీప్ దీదీ మాట్లాడుతూ తన రొమ్ము క్యాన్సర్ ప్రయాణంలో, డా. రఘురాం ఇచ్చిన చికిత్స, శ్రద్ధ, సానుభూతితో నాకు ధైర్యం కలిగించిందని, ఆయన నుంచి అందుకున్న ప్రేరణ కారణంగా నే తాను ధైర్యంగా ముందుకెళ్లగలిగానని తెలిపారు.

# బ్లాక్ మ్యాజిక్ చేయించి ఖతం చేస్తా...




ఎఫ్ సీఐ లే ఔట్ లో శ్రీధర్ రావు ఆక్రమణలను తొలగించి మార్కింగ్ చేసిన హైడ్రా (ఫైల్)

**మాగంటి గోపీనాథ్ కు పట్టిన గతే నీకు పడుతుంది...**

**సంధ్య శ్రీధర్ రావు మాస్ వార్నింగ్**

**వైరల్ గా మారిన వార్నింగ్ ఆడియో క్లిప్**

ఈకబురు, శేరిలింగంపల్లి : ''బ్లాక్ మ్యాజిక్ చేయించి నిన్ను ఖతం చేస్తా... మాగంటి గోపీనాథ్ కు పట్టిన గతే నీకు పడుతుంది... కిడ్నీలు ఫెయిల్ అయి చచ్చిపోతావ్... వారం రోజుల్లో నీ పెళ్ళాం ముండ మోస్తుంది... '' అంటూ సంధ్య శ్రీధర్ రావు ఫోన్ లో మాస్ వార్నింగ్ ఇచ్చి మరోసారి వార్తల్లో నిలిచాడు. సంధ్యా కన్వెన్షన్ ఎండి శ్రీధర్ రావు మీద ఇప్పటికే అనేక కేసులు నమోదు కాగా తాజాగా ఓ వ్యక్తిని ఫోన్ లో బెదిరించిన విషయం వెలుగు చూసింది. బాధితుడు విడుదల చేసిన ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. బాధితుడికి ఫోన్ చేసిన శ్రీధర్ రావు అసభ్య పదజాలంతో దూషిస్తూ, బెదిరింపులకు పాల్పడ్డాడు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని గచ్చిబౌలి సర్వేనెంబర్ 124, 125లలో ఉన్న ఎఫ్ సీఐ లేఅవుట్లో సంధ్యా కన్వెన్షన్ ఎండి శ్రీధర్ రావు చేసిన ఆక్రమణలను తొలగించిన హైడ్రా అధికారులు, ఈనెల 17వ తేదీన సర్వే నిర్వహించి రహదారుల మార్కింగ్ చేపట్టిన విషయం తెలిసిందే. కాగా హైడ్రా అధికారులు సర్వే చేస్తున్న సమయంలో రహమత్ నగర్ కు చెందిన వ్యక్తి అక్కడికి వచ్చి హైడ్రా అధికారులకు పలు ఫిర్యాదులు చేశాడు. దీనిపై కక్ష పెంచుకున్న సంధ్యా శ్రీధర్ రావు బాధితుడికి ఫోన్ చేసి బెదిరింపులకు దిగాడు. మాగంటి గోపీనాథ్ కు పట్టిన గతే నీకు పడుతుందని, బ్లాక్ మ్యాజిక్ చేసి నీ అంతం చూస్తానంటూ బెదిరించాడు. అతి త్వరలో కిడ్నీలు ఫెయిల్ అయి గోపీనాథ్ చేరిన చోటుకే నీవు చేరుతావంటూ భయపెట్టాడు. వారం రోజుల్లో నీ పెళ్ళాం ముండమోస్తుందంటూ అసభ్య పదజాలంతో దూషించాడు. శ్రీధర్ రావు ఫోన్ చేసి బెదిరించడం వీడియో తీసిన బాధితుడు సదరు వీడియోను సోషల్ మీడియాలో పెట్టడంతో ప్రస్తుతం ఈ బెదిరింపు ఆడియో క్లిప్పింగ్ వైరల్ గా మారింది. కాగా ఈ బెదిరింపుపై బాధితుడి నుంచి తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని గచ్చిబౌలి పోలీసులు తెలిపారు. మరోవైపు ఎఫ్సీఐ లేఅవుట్ సర్వే సమయంలో శ్రీధర్ రావు, అతని అనుచరులు ప్లాట్ల యజమానులపై దాడికి పాల్పడడంతో గత రెండు రోజుల క్రితమే గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదైన విషయం తెలిసిందే.



బాధితుడిని ఫోన్ లో బెదిరిస్తున్న శ్రీధర్ రావు

# ఆరు రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.7,700 కోట్లు



**రైతు భరోసా నిధులను తెలంగాణ ప్రభుత్వం వరుసగా ఆరో రోజూ జమ చేసింది. ఇప్పటి వరకు రూ. 7,700 కోట్లను రైతుల ఖాతాల్లోకి వేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. రైతులకు నిధుల పంపిణీలో ఇదే రికార్డుగా...**


ఈ కబురు,హైదరాబాద్: రైతు భరోసా నిధులను తెలంగాణ ప్రభుత్వం వరుసగా ఆరో రోజూ జమ చేసింది. ఇప్పటి వరకు రూ. 7,700 కోట్లను రైతుల ఖాతాల్లోకి వేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. రైతులకు నిధుల పంపిణీలో ఇదే రికార్డుగా పేర్కొంది. రాష్ట్రంలో రైతులకు వానాకాలం పంటల పెట్టుబడి సాయంగా అందించటంలో ప్రభుత్వం సరికొత్త రికార్డు నమోదు చేసింది. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. జూన్16న రైతు నేస్తం వేదికగా సీఎం నేరుగా రైతు భరోసా చెల్లింపులను ప్రారంభించారు. తొలి ఆరు రోజుల్లోనే 66.19 లక్షల మంది రైతులకు రూ. 7770.83 కోట్లను జమ చేసినట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

"శనివారం నాటికే రాష్ట్రంలో 9 ఎకరాల్లోపు భూములున్న రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేశాం. గడిచిన ఏడేళ్లలో ఇంత వేగంగా రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయటం ఇదే మొదటిసారి. గతంలో రైతులకు పంటల పెట్టుబడి సాయం ప్రభుత్వం గరిష్ఠంగా 169 రోజుల వరకు సాగదీసినట్లు పంపిణీ చేసింది. వ్యవసాయ శాఖ రికార్డుల ప్రకారం 2021లో 11 రోజుల వ్యవధిలో రూ.7360 కోట్లు జమ చేయటం ఇప్పటి వరకు ఉన్న రికార్డు. ఇప్పుడు మా ప్రభుత్వం అంతకంటే వేగంగా 6 రోజుల్లోనే రూ.7770 కోట్లు పంపిణీ చేసింది. తొమ్మిది రోజుల్లో మొత్తం రూ.9 వేల కోట్ల పంపిణీ విజయవంతంగా పూర్తి చేయాలని ఆర్థిక, వ్యవసాయ శాఖలు కృషి చేస్తున్నాయి" అని తుమ్మల తెలిపారు.

# హీరో విజయ్ దేవరకొండపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**రెట్రో ప్రీ రిలీజ్ ఈవెంట్ లో చేసిన వ్యాఖ్యలపై కేసు**

గచ్చిబౌలి: టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండపై రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయింది. తమిళ హీరో సూర్య నటించిన రెట్రో సినిమా ఫ్రీ రిలీజ్ ను రాయదుర్గంలోని జేఆర్సి కన్వెన్షన్ సెంటర్ లో ఏప్రిల్ 26వ తేదీన నిర్వహించారు. ఈ ఫ్రీ రిలీజ్ ఈవెంట్ కు ముఖ్యఅతిథిగా రెట్రో హీరో సూర్య తో కలిసి హీరో విజయ్ దేవరకొండ హాజరయ్యారు. ఇండియా పై పాకిస్తాన్ కాల్పులు జరుపుతున్న వేళ ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారాన్ని రేపే. కశ్మీర్ మనదే.. కాశ్మీర్ ప్రజలు మనవాళ్లే అని, 500 సంవత్సరాల క్రితం ట్రైబల్స్ యుద్ధం చేసిన రీతిలో పాకిస్థాన్ భారత్ మీద యుద్ధం చేస్తుందని అన్నారు. భారత్ పాకిస్తాన్ మీద యుద్ధం చేయనవసరం లేదని, తిండి, నీళ్ళు లేక వాళ్ల ప్రజలే పాకిస్థాన్ మీద యుద్ధం చేస్తారని వ్యాఖ్యానించారు. కాగా విజయ దేవరకొండ చేసిన '500 ఏళ్ల క్రితం ట్రైబల్స్ చేసినట్లుగా' అన్న వ్యాఖ్యలు గిరిజనులను కించపరిచేలా ఉన్నాయని జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ ట్రైబల్ కమ్యూనిటీస్ స్టేట్ ప్రెసిడెంట్ నినావత్ అశోక్ కుమార్ నాయక్ అలియాస్ అశోక్ రాథోడ్ ఈనెల 17న రాయదుర్గం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. లీగల్ ఒపీనియన్ తీసుకున్న రాయదుర్గం పోలీసులు కోర్టు అనుమతి మేరకు శనివారం విజయ్ దేవరకొండపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేశారు.




# హెజ్‌బొల్లా యూటర్న్.. ఇరాన్ ఆ ఒక్క ఆశ ఆవిరి!

**ఇజ్రాయెల్ , అమెరికా వరుస దాడులతో ఉక్కిరిబిక్కిరవుతున్న ఇరాన్‌కు మరో చేదు వార్త. ఇన్నాళ్లూ ఆ దేశానికి నమ్మినబంటులా వ్యవహరించిన లెబనాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థ హెజ్‌బొల్లా యూటర్న్ తీసుకుంది.**

ఈ కబురు: ఇజ్రాయెల్ , అమెరికా వరుస దాడులతో ఉక్కిరిబిక్కిరవుతున్న ఇరాన్‌కు మరో చేదు వార్త. ఇన్నాళ్లూ ఆ దేశానికి నమ్మినబంటులా వ్యవహరించిన లెబనాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థ హెజ్‌బొల్లా యూటర్న్ తీసుకుంది. ఇరాన్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పై దాడి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇటీవల ప్రకటించిన హెజ్‌బొల్లా.. తాజాగా మాట మార్చింది. టెహ్రాన్‌పై అమెరికా దాడులకు దిగిన నేపథ్యంలో అటు ఇజ్రాయెల్‌పై గానీ, ఇటు అమెరికాపై గానీ దాడులు చేయబోమని ఆ సంస్థ అధికార ప్రతినిధి అంతర్జాతీయ మీడియాకు వెల్లడించారు.'' ఇరాన్ తనను తాను రక్షించుకోగలదు. అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడిగా విరుచుకుపడినా.. ఆ రెండు దేశాలకు తగిన బుద్ధి చెప్పగలదు. కాల్పుల విరమణ ఒప్పందానికి హెజ్‌బొల్లా కట్టుబడి ఉంది. ఇజ్రాయెల్ దాడులు చేసేంత వరకు.. ఆ దేశ భూభాగంపై మేం దాడులు చేయబోం'' అని హెజ్‌బొల్లా పేర్కొంది. గతేడాది నవంబర్‌లో ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే.హమాస్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా దాడులు చేయడంతో.. ప్రతి చర్యగా ఇజ్రాయెల్ ఆర్మీ విరుచుకుపడింది. ఆ సంస్థకు చెందిన పలు స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలోనే అమెరికా మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.





# కోడింగ్ పోరులో కంపెనీలు..

**ఏఐ కోడింగ్ టూల్స్ మార్కెట్ ఏటా 28 శాతం వృద్ధి**
**2028 నాటికి 12.6 బిలియన్ డాలర్లకు చేరొచ్చని అంచనా**
**టూల్స్ వినియోగాన్ని 80 శాతానికి పెంచుకునే ప్రయత్నాల్లో సంస్థలు**

సాంకేతికత పెరిగే కొద్దీ కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో కొత్త రకం యుద్ధాలు మొదలవుతున్నాయి. పైథాన్, రస్ట్‌లాంటి ప్రోగ్రామింగ్ ల్యాంగ్వేజ్‌లతో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో వాటాల కోసం అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజాలు, అంకుర సంస్థలు ఒకదానితో మరొకటి పోటీపడుతూ కత్తులు దూసుకుంటున్నాయి. ఏఐ టెక్ దిగ్గజాలు ఇటీవలే పోటాపోటీగా కొత్త సాధనాలను ఆవిష్కరించాయి. గూగుల్ తమ గోడింగ్ ఏజెంట్ జ్యూల్స్‌ను, మైక్రోసాఫ్ట్ గిట్‌హబ్ ఏఐ ఏజెంటును, కోడింగ్ స్టార్టప్ విండ్‌సర్ఫ్‌ను 3 బిలియన్ డాలర్లతో కొన్న ఊపులో ఓపెన్‌ఏఐ సంస్థ కోడెక్స్‌ను ప్రవేశపెట్టాయి.

వీటన్నింటి లక్ష్యం ఏమిటంటే, కోడింగ్ రాయడంలో డెవలపర్లకు సహాయం చేయడం, బగ్‌లను ఫిక్స్ చేయడం, అలాగే కర్సర్, లవబుల్, బోల్ట్‌లాంటి స్టార్టప్‌లతో నేరుగా పోటీపడటం. డెవలపర్లు, అంకుర సంస్థలు ఈ పరిణామాలపై పెద్దగా ఆశ్చర్యపోవడం లేదు. జెన్‌ఏఐ రేసుతో ముందుగా ప్రభావం పడేది సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ విభాగమేనని పరిశీలకులు చెబుతున్నారు. కంపెనీలు ఇప్పటికే సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కోసం కోడింగ్ టూల్‌స్‌ను విరివిగా ఉపయోగిస్తుండటం ఇందుకు నిదర్శనమంటున్నారు.

**టూల్స్ వాడకం ఒక్కటే ఆప్షన్..**

ఏఐ టూల్‌స్‌ను ఉపయోగించడాన్ని నేర్చుకోవడం తప్ప ప్రస్తుతం వేరే ఆప్షన్ లేదని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. గూగుల్, మైక్రోసాఫ్ట్ కంపెనీల్లో ఇప్పటికే కోడింగ్ 30 శాతం ఏఐ ద్వారానే జరుగుతోంది. అటు ఇన్‌మొబీ సంస్థ కోడింగ్‌లో దాదాపు 50 శాతం ఏఐతోనే జరుగుతోంది. దీన్ని 80 శాతానికి పెంచుకునే ప్రయత్నాల్లో కంపెనీ ఉంది.

మార్కెట్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫాం మార్కెట్స్‌అండ్‌మార్కెట్స్ గణాంకాల ప్రకారం ఏఐ కోడింగ్ టూల్ మార్కెట్ ఏటా 28 శాతం వృద్ధి చెందుతూ 2028 నాటికి 12.6 బిలియన్ డాలర్లకు చేరుతుందనే అంచనాలు ఉన్నాయి. ఉత్పాదకత పెరగడంపరంగా ఉద్యోగులకు ఉపయోగకరంగా ఉండటం, మార్కెటింగ్ .. సేల్స్‌లాంటి నాన్-టెక్నికల్ టీమ్‌లు కూడా ఉపయోగించడానికి సులువుగా ఉండటం వంటి అంశాల కారణంగా కోడింగ్ టూల్స్ వినియోగం పెరుగుతోంది. దీంతో ఈ విభాగంపై భారీగా ఇన్వెస్ట్ చేసిన టెక్ దిగ్గజాలకు ఆదాయార్జనకు ఇదొక కొత్త మార్గంగా నిలుస్తోంది.

**కొత్త ఆదాయ మార్గం..**

ఫౌండేషనల్ మోడల్స్‌పై కోట్ల కొద్దీ డాలర్లు కుమ్మరించిన కంపెనీలు ఇప్పుడు వాటిపై రాబడులు అందుకోవడంపై మరింతగా దృష్టి పెడుతున్నాయని ఎల్‌ఎల్‌ఎం ఎవాల్యుయేషన్ ప్లాట్‌ఫాం అయిన నోవియం వర్గాలు తెలిపాయి. ఎల్‌ఎల్‌ఎంలకు కోడ్ జనరేట్ చేయడమనేది ప్రధాన ఆదాయ వనరుగా ఉంటోందని వివరించాయి. కర్సర్ అనే సంస్థ గత రెండేళ్లుగా ఏటా 300 మిలియన్ డాలర్ల మేర ఆదాయాలను ఆర్జిస్తోందని పేర్కొన్నాయి. ఇక బోల్ట్, లవబుల్‌లాంటి సంస్థలు కూడా ఊహించని స్థాయిలో ఆదాయాలు ఆర్జిస్తున్నాయి. తమ ఇంజినీర్ల ఉత్పాదకత కనీసం 10-20 శాతమైన పెరుగుతుందంటే ఈ టూల్స్‌పై ఇన్వెస్ట్ చేసేందుకు కంపెనీలు ముందుకొస్తున్నాయి. ప్రస్తుతం కోడింగ్ ఆటోమేషన్ అనేది ప్రస్తుతం హాట్ సెక్టార్‌గా మారిందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. టెక్నికల్‌యేతర నేపథ్యాలున్న వారు కూడా సులభంగా, సరళంగా వెబ్‌సైట్‌లు, చాట్‌బాట్లను రూపొందించడానికి ఇది ఉపయోగపడుతోందని వివరించాయి. సాధారణంగా పెద్ద కంపెనీల్లో ఏఐ టూల్‌స్‌ను మిగతా అవసరాల కోసం పెద్దగా ఉపయోగించకపోయినా ఉత్పాదకతను పెంచుకునేందుకు ఉపయోగించుకుంటున్నాయి.

**సవాళ్లూ ఉన్నాయి..**

కోడింగ్ పని 70 శాతం వేగవంతమవడానికి ఏఐ టూల్స్ ఉపయోగపడుతున్నాయి. కోడింగ్ చేయడానికి టూల్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నప్పటికీ, వీటితో సవాళ్లు కూడా ఉన్నాయని నిపుణులు తెలిపారు. పని వేగవంతమవుతోంది కాబట్టి ఏఐని ఉపయోగించి ప్రతి ఒక్కరూ కోడింగ్ చేసేయొచ్చనే అపోహలు ఉంటున్నాయని పేర్కొన్నారు. 70 శాతం పూర్తయితే సరిపోదు, దాన్ని 100 శాతం వరకు తీసుకెళ్లేందుకు నిపుణుల అవసరం అవుతుందని వివరించారు. అంతేగాదు, కోడింగ్ టూల్స్ వినియోగం పెరిగే కొద్దీ రివ్యూ చేయాల్సిన కోడ్స్ సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోందని పేర్కొన్నారు. తమ కస్టమర్లపై ప్రభావం పడకుండా రివ్యూ ప్రక్రియలను కూడా కంపెనీలు ఆటోమేట్ చేస్తున్నాయి. తాము ఏకకాలంలో వివిధ సిస్టమ్‌లను అభివృద్ధి చేస్తూనే, వాటి అమలు తీరుతెన్నులను కూడా పర్యవేక్షించే ప్రయత్నాల్లో ఉన్నామని ఇన్‌మొబి వర్గాలు తెలిపాయి. ఎప్పటికప్పుడు తప్పొప్పులను పరీక్షించుకుంటూ ముందుకెళ్తుండటం వల్ల తమ దగ్గర కోడింగ్‌లో ఏఐ వినియోగం ప్రస్తుతానికి యాభై శాతం స్థాయిలోనే ఉందని వివరించాయి.



# సెబీ నిబంధనల్లో వెసులుబాటు

పెట్టుబడి సలహాదారులు (ఐఏలు), పరిశోధన విశ్లేషకులకు (ఆర్ఏలు) సెబీ నిబంధనల్లో వెసులుబాటు కల్పించింది. తమ డిపాజిట్ అవసరాలకు అనుగుణంగా వారు ఇప్పటి వరకు నిబంధనల ప్రకారం బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో నిర్ణీత మొత్తాన్ని ఇన్వెస్ట్ చేయాల్సి వచ్చేది. ఇప్పుడు ఎఫ్‌డీలకు అదనంగా లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్, ఓవర్‌నైట్ మ్యూచువల్ ఫండ్‌స్‌కు సైతం సెబీ అనుమతించింది.

ఏదేనీ షెడ్యూల్డ్ బ్యాంకులో ఎఫ్‌డీ చేసి, అడ్మినిస్ట్రేషన్ అండ్ సూపర్‌వైజరీ బాడీ (ఏఎస్‌బీ) పేరిట లీన్‌మార్‌క్‌డ్ (హక్కులు కల్పించడం) చేయాల్సి వచ్చేది. ఎఫ్‌డీ ఖాతాల ప్రారంభం విషయంలో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు సెబీ దృష్టికి తీసుకెళ్లారు. ఎఫ్‌డీకి ప్రత్యామ్నాయంగా ఏఎస్‌బీకి అనుకూలంగా మార్క్ చేసిన లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ యూనిట్లను కూడా అనుమతించవచ్చని వారు సూచించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనకు సెబీ బోర్డు తాజాగా ఆమోదం తెలిపింది.

ఈ ప్రతిపాదనను ఆమోదించిన సెబీ బోర్డు లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లను తక్కువ రిస్క్, తక్కువ అస్థిర సాధనాలుగా పరిగణించవచ్చని పేర్కొంది. అంతేకాకుండా లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్ పై కూడా లైను మార్క్ చేయవచ్చు. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ యూనిట్లపై లీన్ నిర్వహణ, లీన్ అమలు సెక్యూరిటీస్ మార్కెట్ ఎకోసిస్టమ్ పరిధిలోనే ఉందని, ఇది మరింత సమర్థతను తీసుకువస్తుందని సెబీ తెలిపింది.




# కొత్త ఫోన్.. రూ.25 వేలకే 3డీ కర్వ్‌డ్ డిస్‌ప్లే

స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ వివో కొత్తగా వై సిరీస్‌లో వై400 ప్రో ఫోన్‌ను ఆవిష్కరించింది. దీని ధర రూ. 24,999 (8జీబీ, 128 జీబీ) నుంచి ప్రారంభమై రూ. 26,999 వరకు (8 జీబీ, 256 జీబీ) వరకు ఉంటుంది. ఈ సెగ్మెంట్లోనే అత్యంత పల్చని 3డీ కర్వ్‌డ్ డిస్‌ప్లే, 6.78 అంగుళాల ఎఫ్‌హెచ్‌డీ, అమోలెడ్ డిస్‌ప్లే, 90వాట్ ఫ్లాష్‌చార్జ్, సోనీ మల్టీఫోకల్ పోర్‌ర్‌టెయిట్, ముందు.. వెనుక కెమెరాలతో 4కే వీడియో రికార్డింగ్ సామర్థ్యాలు మొదలైన ప్రత్యేకతలు ఇందులో ఉన్నాయి. ఇది ఫ్రీస్టైల్ వైట్, నెబ్యులా పర్పుల్, ఫెస్ట్ గోల్డ్ అనే మూడు రంగుల్లో లభిస్తుంది.

**వివో వై400 ప్రో 5జీ స్పెసిఫికేషన్లు**

6.77 అంగుళాల ఫుల్ హెచ్ డీ అమోలెడ్ 20:9 యాస్పెక్ట్ రేషియో స్క్రీన్ విత్ హెచ్ డీఆర్ 10+, 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్, 4500 నిట్స్ పీక్ బ్రైట్ నెస్
2.5 గిగాహెర్ట్జ్ వరకూ ఆక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 7300 4ఎన్ఎం ప్రాసెసర్, మాలిజీ615 ఎంసీ2 జీపీయూ, 8 జీబీ LPDDR4X ర్యామ్ విత్ 128 జీబీ / 256 జీబీ (యూఎఫ్ఎస్ 2.2) స్టోరేజ్
ఆండ్రాయిడ్ 15 విత్ ఫన్ టచ్ ఓఎస్ 15
డ్యూయల్ సిమ్ (నానో + నానో)
50 మెగాపిక్సెల్ కెమెరా విత్ సోనీ ఐఎంఎక్స్ 882 సెన్సార్, ఓఐఎస్, ఎఫ్ / 1.79 ఎపర్చర్, 2 మెగాపిక్సెల్ డెప్త్ సెన్సార్ విత్ ఎఫ్ / 2.4 ఎపర్చర్, ఆరా లైట్
32 మెగా పిక్సల్ ఫ్రంట్ కెమెరా
ఇన్ డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సార్
యూఎస్‌బీ టైప్‌సీ ఆడియో, స్టీరియో స్పీకర్లు
దుమ్ము, స్ప్లాష్ రెసిస్టెంట్ (IP65 రేటింగ్)
90వాట్ ఫాస్ట్ ఛార్జింగ్‌తో 5500ఎంఏహెచ్ బ్యాటరీ
అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, వివో ఇండియా ఆన్‌లైన్ స్టోర్, ఆఫ్‌లైన్ స్టోర్లలో జూన్ 27 నుంచి ప్రీ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి.




# నికర పన్ను వసూళ్లు డౌన్..

**ఇప్పటివరకు రూ. 4.59 లక్షల కోట్లే వసూలు**
**అడ్వాన్స్ ట్యాక్స్ వసూళ్లు తగ్గడం, రిఫండ్‌లు పెరగడం కారణం**

**న్యూఢిల్లీ:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు నికర పన్ను వసూళ్లు రూ. 4.59 లక్షల కోట్లకు పరిమితమయ్యాయి. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే వ్యవధితో పోలిస్తే 1.39 శాతం తగ్గాయి. అడ్వాన్స్ ట్యాక్స్ వసూళ్లు నెమ్మదించడం, రిఫండ్‌లు అధిక స్థాయిలో ఉండటం ఇందుకు కారణం. రిఫండ్‌లు 58 శాతం పెరిగి రూ. 86,385 కోట్లకు చేరాయి. కేంద్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన గణాంకాల్లో ఈ అంశాలు వెల్లడయ్యాయి.

కార్పొరేట్ల లాభదాయకత, వ్యక్తుల ఆదాయాలను ప్రతిబింబించే అడ్వాన్స్ ట్యాక్స్ చెల్లింపులు ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి జూన్ 19 మధ్యకాలంలో సుమారు 4 శాతం పెరిగి రూ. 1.56 లక్షల కోట్లకు చేరాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే వ్యవధిలో ఇది 27 శాతం వృద్ధి నమోదు చేసింది. కార్పొరేట్లు చెల్లించిన అడ్వాన్స్ ట్యాక్స్ సుమారు 6 శాతం వృద్ధితో రూ. 1.22 లక్షల కోట్లకు చేరగా, వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు సహా కార్పొరేట్‌యేతరుల చెల్లింపులు 2.68 శాతం క్షీణించి రూ. 33,928 కోట్లకు పరిమితమయ్యాయి.

సాధారణంగా అడ్వాన్స్ ట్యాక్స్‌ను నాలుగు విడతల్లో (జూన్, సెప్టెంబర్, డిసెంబర్, మార్చి) చెల్లిస్తారు. మరోవైపు, స్థూల ప్రత్యక్ష పన్నుల వసూళ్లు సుమారు 5 శాతం పెరిగి రూ. 5.45 లక్షల కోట్లకు పెరిగాయి. సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్‌టీటీ) 12 శాతం పెరిగి రూ. 13,013 కోట్లకు చేరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం రూ. 25.20 లక్షల కోట్ల ప్రత్యక్ష పన్ను వసూళ్లను లక్ష్యంగా పెట్టుకుంది. క్రితం ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 12.7 శాతం అధికం. జూన్ 19 వరకు నిర్దేశించుకున్న టార్గెట్‌లో 18.21 శాతం వసూళ్లను ప్రభుత్వం సాధించింది. 2026 ఆర్థిక సంవత్సరంలో ఎస్‌టీటీ ద్వారా రూ. 78,000 కోట్లు వసూలు చేయాలనేది లక్ష్యంగా పెట్టుకుంది.

# హెచ్‌డీఎఫ్‌సీ కొనుగోలుకు ఐసీఐసీఐ బ్యాంకు ఆఫర్

**సీనియర్ బ్యాంకర్ పరేఖ్ వెల్లడి**

**న్యూఢిల్లీ:** ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ బ్యాంక్ కొన్నాళ్ల క్రితం హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్‌ను కొనుగోలుపై ఆసక్తి చూపింది. అందుకోసం ఆఫర్ కూడా ఇచ్చింది. కానీ హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్ ఆ ప్రతిపాదనను తిరస్కరించింది. ఐసీఐసీఐ బ్యాంక్ మాజీ ఎండీ చందా కొచర్‌తో నిర్వహించిన చర్చాగోష్ఠి సందర్భంగా హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్ మాజీ చైర్మన్, సీనియర్ బ్యాంకర్ దీపక్ పరేఖ్ ఈ విషయాలు వెల్లడించారు.

'ఐసీఐసీఐతోనే హెచ్‌డీఎఫ్‌సీ ప్రారంభమైంది. అలాంటప్పుడు సొంతింటికి తిరిగి రావచ్చు కదా, అని ఒకసారి మీరు ఆఫర్ ఇచ్చిన సంగతి నాకు గుర్తుంది. కానీ దాన్ని నేను తిరస్కరించాను. అది సముచితం కాదని చెప్పాను' అని పరేఖ్ గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత నియంత్రణ నిబంధనల ఒత్తిడి కారణంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో సంస్థను విలీనం చేశామని, ఈ విషయంలో రిజర్వ్ బ్యాంక్ తమకు కొంత తోడ్పాటు అందించిందని ఆయన చెప్పారు.

విలీనమనేది సంస్థకు మేలు చేసేది కాగా, భారీ స్థాయి బ్యాంకులు ఉండటమనేది దేశానికే మంచి చేస్తుందని పరేఖ్ పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ భారతీయ బ్యాంకులు ఇతర సంస్థల కొనుగోళ్ల ద్వారా మరింత బలోపేతం కావడంపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. 44 ఏళ్ల చరిత్ర గల హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్ సంస్థ రివర్స్ మెర్జర్ ద్వారా అనుబంధ సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో విలీనమైన సంగతి తెలిసిందే. ఈ రివర్స్ మెర్జర్‌కి ముందు దాన్ని కొనుగోలు చేసేందుకు ఐసీఐసీఐ బ్యాంకు ప్రతిపాదన చేసింది. హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్ ఏర్పాటుకు ఐసీఐసీఐ బ్యాంక్ మాతృ సంస్థ ఐసీఐసీఐ లిమిటెడ్ ఆర్థికంగా తోడ్పాటు అందించింది.

# జియో నుంచి 2 కొత్త ప్లాన్‌లు.. ప్రత్యేక బెనిఫిట్లు..




మొబైల్ గేమర్లకు శుభవార్త.. గేమింగ్ ఔత్సాహికుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన రెండు కొత్త అపరిమిత 5జీ డేటా ప్లాన్లను రిలయన్స్ జియో లాంచ్ చేసింది. ఈ కొత్త ప్లాన్లు హైస్పీడ్ డేటాను మాత్రమే కాకుండా ఉచిత బ్యాటిల్‌గ్రౌండ్స్ మొబైల్ ఇండియా (బీజీఎంఐ) స్కిన్లు, జియోగేమ్స్ క్లౌడ్ యాక్సెస్ వంటి గేమింగ్ ప్రయోజనాలను కూడా అందిస్తాయి. వినియోగదారులు వాటిని డౌన్లోడ్ చేయకుండానే 500కి పైగా ప్రీమియం గేమ్‌లను ఆడుకోవచ్చు.

**ప్లాన్ వివరాలు.. ప్రయోజనాలు**

జియో ప్రారంభించిన కొత్త ప్లాన్‌లు.. ఒకటి రూ.495 ప్లాన్, మరొకటి రూ.545 ప్లాన్. ఈ రెండు ప్లాన్లూ 28 రోజుల వ్యాలిడిటీతో వస్తాయి. రూ.495 ప్లాన్లో రోజుకు 1.5 జీబీ డేటా, అదనంగా 5 జీబీ బోనస్ డేటా, అపరిమిత వాయిస్ కాల్స్, జియోగేమ్స్ క్లౌడ్ యాక్సెస్ లభిస్తుంది. రూ.545 ప్లాన్లో రోజుకు 2 జీబీ 4జీ డేటా, అన్లిమిటెడ్ 5జీ డేటాతో పాటు అదే గేమింగ్ బెనిఫిట్స్ లభిస్తాయి.

రెండు ప్లాన్లలో బార్డ్స్ జర్నీ సెట్, డెసర్ట్ టాస్క్ ఫోర్స్ మాస్క్, ట్యాప్ బూమ్ మొలోటోవ్ కాక్టెయిల్ వంటి ప్లేయర్లకు ఉచిత ఇన్‌గేమ్ వస్తువులను అందించే ప్రత్యేక బీజీఎంఐ రివార్డ్ కూపన్లు కూడా ఉన్నాయి. ఈ రివార్డులను క్లెయిమ్ చేసుకోవడానికి వినియోగదారులు గేమింగ్ ప్యాక్‌లలో దేనితోనైనా రీఛార్జ్ చేసుకోవచ్చు. రీఛార్జ్ చేసిన తర్వాత, ధృవీకరణ సందేశం వస్తుంది. మై జియో యాప్‌లో రివార్డ్ కూపన్లు లభిస్తాయి. ప్లేయర్ క్యారెక్టర్ ఐడీ, ఇచ్చిన యూనిక్ కోడ్ ఉపయోగించి ఈ కూపన్లను అధికారిక బీజీఎంఐ వెబ్సైట్లో రీడీమ్ చేసుకోవచ్చు.

ఇక జియోగేమ్స్ క్లౌడ్ వినియోగదారులు హైఎండ్ పరికరాలు అవసరం లేకుండా నేరుగా వారి స్మార్ట్‌ఫోన్లు, టీవీలు లేదా బ్రౌజర్లలో గేమ్స్ ఆడవచ్చు .ఈ సేవను పొందడానికి వినియోగదారులు జియో గేమ్స్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసి, వారి జియో నంబర్‌తో లాగిన్ కావాలి. సబ్ స్క్రిప్షన్ ఆటోమేటిక్‌గా యాక్టివేట్ అవుతుంది.

# ఆ ఛాన్స్ నాకెక్కడ వస్తుంది? దక్కదనుకున్నదే దక్కింది!



'ఆ ఛాన్స్ నాకు ఎక్కడ దక్కుతుంది?' అని ఓ ఇంటర్వ్యూలో చెప్పిన త్రిప్తికి.. కొన్ని రోజుల్లోనే ఆ అవకాశం పెద్ద పెద్ద స్టార్ హీరోయిన్స్ చుట్టూ తిరిగి చివరకు ఆమెనే వరించింది. దీపికా పదుకొణే ప్లేస్‌ని భర్తీ చేసిన త్రిప్తి తాజా జర్నీ ఆసక్తికరమే కాదు, ఆశ్చర్యకరమైనది కూడా!

**టాలీవుడ్‌లోనూ గుర్తింపు**

బాలీవుడ్ హీరోయిన్ త్రిప్తి డిమ్రి .. సందీప్ రెడ్డి వంగా 'యానిమల్' సినిమాలో నటించి టాలీవుడ్‌లోనూ మంచి గుర్తింపు సంపాదించింది. ఇప్పుడదే దర్శకుడు ప్రభాస్‌తో చేస్తున్న భారీ ప్రాజెక్ట్ 'స్పిరిట్'లో హీరోయిన్ ఛాన్స్ దక్కించుకొని ఒక్కసారిగా టాక్ ఆఫ్ ది టౌన్ అయిపోయింది. త్రిప్తి.. దీపికా పదుకొణెకు పెద్ద అభిమాని. చిన్నతనంలో 'చాందినీ చౌక్ టు చైనా' సినిమాలో దీపికా లుక్ చూసి, అదే స్టయిల్‌లో హెయిర్ కట్ చేసుకుందట!

**మందు జోలికి వెళ్లను**

మొన్నటి వరకు టీ ఎక్కువగా తాగే త్రిప్తి, ఇప్పుడు కాఫీ మీద మక్కువ పెంచుకుందట. టీ, కాఫీ తప్ప... ఇప్పటివరకు ఎప్పుడూ ఆల్కహాల్ టేస్ట్ చేయలేదని, భవిష్యత్తులో చేయాలనే ఆలోచన కూడా లేదని ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. ఇండియన్ సినిమాల్లో న్యూడ్‌గా నటించేందుకు ధైర్యం చేసిన అరుదైన నటీమణుల్లో త్రిప్తి ఒకరు. 'యానిమల్'లో బోల్డ్ సీన్లు చేసిన తర్వాత స్టార్ అయింది. అయితే ఆ సీన్లు చూసి తల్లిదండ్రులు ఇబ్బంది పడ్డారని ఒప్పుకుంది. అయినా కెరీర్ కోసం ఇలాంటి సాహసాలు అవసరమే అంటోంది.

**యానిమల్ మూవీతో దశ తిరిగింది**

త్రిప్తి 2017లో 'పోస్టర్ బాయ్స్' సినిమాతో రంగ ప్రవేశం చేసింది. 'లైలా మజ్ను', 'బుల్ బుల్' వంటి చిత్రాల్లో నటించినా పెద్దగా పాపులారిటీ రాలేదు. చిన్నప్పటి నుంచే టాప్ హీరోయిన్ కావాలని కలలు కన్న త్రిప్తి, అవి నెరవేరక మొదట్లో చాలా డిజప్పాయింట్ అయిందట! సరిగ్గా అలాంటి సమయంలో 'యానిమల్' ఛాన్స్ రావడంతో వదులుకోలేకపోయింది. ఆ సినిమా ఆమె కెరీర్‌ను ఊహించని ఎత్తులకు చేర్చింది. రష్మిక మందన్నా కన్నా త్రిప్తికి 'ఛోటా భాభీ'గా ఎక్కువ క్రేజ్ వచ్చింది.

**బాలీవుడ్ సినిమాలు**

ఆ తర్వాత కూడా బోల్డ్ కథలే త్రిప్తిని వెతుక్కుంటూ వచ్చాయి. 'బ్యాడ్ న్యూస్' చిత్రంలో ఇద్దరు బాయ్‌ఫ్రెండ్స్‌లో ఎవరి వల్ల గర్భం దాల్చిందో తెలియని యువతి పాత్రలో నటించింది. అలాగే, 'విక్కీ విద్యా కా వోహ్ వాలా వీడియో' అనే సినిమా హాలీవుడ్ సెక్స్ టేప్ కాన్సెప్ట్ ఆధారంగా తెరకెక్కింది. కొత్తగా పెళ్లైన జంట తమ మొదటి రాత్రిని షూట్ చేయడం, ఆ వీడియో లీక్ కావడం చుట్టూ కథ తిరుగుతుంది. ఈ సినిమాలో రాజ్ కుమార్ రావుతో కలిసి నటించింది.

**విమర్శలు**

త్రిప్తి నటనపై, డ్యాన్స్‌పై కొన్ని విమర్శలు వచ్చినా.. గ్లామర్, టాలెంట్, సక్సెస్ వల్ల అవకాశాలు మళ్లీ మళ్లీ వస్తున్నాయి. 'యానిమల్'లో న్యూడ్ సీన్ తీసే సమయంలో డైరెక్టర్, హీరో ఎంతో మద్దతు ఇచ్చారని తెలిపింది. ఆ సీన్‌ను చాలా అందంగా చూపించారని, ఏ కాస్త అసౌకర్యంగా ఫీల్ అయినా షూటింగ్ ఆపేస్తామని మాట ఇచ్చిన తర్వాతే షూట్ చేశారని చెప్పింది త్రిప్తి.

**స్పిరిట్‌లో నేనా?**

ఒకసారి ఓ జర్నలిస్టు త్రిప్తిని 'స్పిరిట్ సినిమాలో మీకు ఛాన్స్ వస్తుందా?' అని అడిగినప్పుడు 'ఒక్క శాతం కూడా అవకాశం లేదు. అంత పెద్ద ప్రాజెక్ట్‌లోకి ఎలా వస్తాను?' అని ఆశ్చర్యంగా అంది. పైగా సందీప్ రెడ్డి వంగా తనకే మళ్లీ ఛాన్స్ ఇస్తాడా? అంటూ ఎదురు ప్రశ్నించింది. కానీ, విధి, సినిమా రంగం రెండూ మాయామయం! చివరకు దీపికా పదుకొణె స్థానంలో త్రిప్తి వచ్చి చేరింది.




# 'లోపలికి రా చెప్తా' ట్రైలర్ రిలీజ్

కొండా వెంకట రాజేంద్ర, మనీషా, సుస్మిత, సాంచిరాయ్ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా 'లోపలికి రా చెప్తా'. లక్ష్మీ గణేష్, వెంకట రాజేంద్ర సంయుక్తంగా నిర్మిస్తున్న హారర్ కామెడీ సినిమాకు కొండా వెంకట రాజేంద్ర హీరోగా నటించడమే కాకుండా ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వ బాధ్యతలను కూడా నిర్వహిస్తున్నారు.జూలై 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో ఈ సినిమా రాబోతున్న సందర్భంగా తాజాగా ట్రైలర్ విడుదల చేశారు. ప్రముఖ రచయిత విజయేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ట్రైలర్ లాంచ్ జరిగింది. రచయిత విజయేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. ట్రైలర్ చూశాక మీలో భయం కలిగే ఉంటుంది. మనల్ని భయపెట్టే విషయాలు ఈ సినిమాలోలాగే బయట కూడా చాలా జరుగుతున్నాయి. 'లోపలికి రా చెప్తా' సినిమా ప్రేక్షకుల్ని భయపెట్టడమే కాదు, వారి దగ్గర నుంచి మంచి కలెక్షన్స్ కూడా రాబట్టాలని నా బెస్ట్ విషెస్ అని చెప్పుకొచ్చారు.




# దళపతి విజయ్ కొత్త మూవీ.. రీమేక్‌పై ఓ క్లారిటీ!

తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ పుట్టినరోజు సందర్భంగా అతడి చివరి సినిమా నుంచి సర్‌ప్రైజ్ వచ్చింది. అర్ధరాత్రి 12 గంటలకు ఫస్ట్ రోర్ పేరిట 'జన నాయగణ్' నుంచి వీడియో రిలీజ్ చేశారు. ఇందులో విజయ్ పోలీస్‌గా కనిపించాడు. ఇప్పుడు ఈ వీడియోకు ఇతడి అభిమానుల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. ఎప్పటిలానే అనిరుధ్ తన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్‌తో ఆకట్టుకున్నాడు.బయటకు చెప్పలేదు గానీ 'జన నాయగణ్' సినిమా 'భగవంత్ కేసరి' అనే తెలుగు సినిమాకు రీమేక్. గతంలో పలు అనుమానాలు ఉండేవి. కానీ ఇప్పుడు పోలీస్ గెటప్‌లో ఉన్న వీడియో రిలీజ్ చేయడంతో కొంతవరకు క్లారిటీ వచ్చేసింది. ఇక ట్రైలర్, మిగతా కంటెంట్ వస్తే గనుక రీమేక్ కాదా అనేది కన్ఫర్మ్ అయిపోతుంది.

హెచ్. వినోద్ దర్శకత్వం వహిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్. ఈమె షూటింగ్ రీసెంట్‌గానే పూర్తయింది. మలయాళ బ్యూటీ మమిత బైజు కీలక పాత్రలో నటిస్తోంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 9న థియేటర్లలోకి రానుందని అధికారికంగా ప్రకటించారు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో రిలీజ్ చేయనున్నట్లు క్లారిటీ ఇచ్చేశారు. ఇప్పటికే రాజకీయాల్లకి అడుగుపెట్టిన విజయ్‌కి ఇదే చివరి చిత్రం కావడంతో అటు అంచనాలు గట్టిగానే ఉన్నాయి.



# ప్రభాస్ 'రాజాసాబ్' హీరోయిన్‌కి అవార్డ్

'రాజాసాబ్' బ్యూటీ, హీరోయిన్ మాళవిక మోహనన్ మరో అవార్డ్ దక్కించుకుంది. ముంబైలో జరిగిన ఐడబ్ల్యూఎంబజ్ డిజిటల్ అవార్డ్స్‌లో పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ దక్కించుకుంది. ఓటీటీ, వెబ్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు సంబంధించిన బిగ్గెస్ట్ అవార్డ్స్‌గా ఈ సంస్థకు పేరుంది. ఈ ఈవెంట్‌లో రెడ్ కార్పెట్‌పై నడిచిన మాళవిక.. ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఫొటోల్ని తన ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. మాళవిక మోహనన్ ప్రస్తుతం ప్రభాస్ సరసన రాజా సాబ్ మూవీలో నటిస్తోంది. ఈ సినిమాతోనే టాలీవుడ్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. రీసెంట్ గా రిలీజ్ చేసిన రాజాసాబ్ టీజర్‌లో మాళవిక స్టన్నింగ్ లుక్స్‌తో ఆకట్టుకుంది. డిసెంబరులో రిలీజయ్యే ఈ చిత్రంతో తెలుగు ఆడియెన్స్‌కు మరింత దగ్గర అవుతుందేమో చూడాలి.

కేరళకు చెందిన మాళవిక.. 2013లో తొలుత మలయాళ సినిమాలతోనే నటిగా ఎంట్రీ ఇచ్చింది. తర్వాత కన్నడ, హిందీలోనూ పలు చిత్రాలు చేసింది. రజినీకాంత్ 'పేట' మూవీ ఈమెకు కాస్త గుర్తింపు తీసుకొచ్చింది. దళపతి విజయ్ 'మాస్టర్'తో మరో హిట్ అందుకుంది. గతేడాది 'యుద్రా' అనే హిందీ సినిమా చేసింది. ఘోరమైన డిజాస్టర్ అయింది. దీంతో ప్రస్తుతం ఆశలన్నీ 'రాజాసాబ్'పైనే పెట్టుకుంది. ఇది కాకుండా సర్దార్ 2, హృదయపూర్వం అనే చిత్రాల్లో నటిస్తోంది.

# తెలుగమ్మాయిలకు 20 శాతమే.. ఇంత కష్టం ఎక్కడా లేదు : అనన్య నాగళ్ల



టాలీవుడ్‌లో తెలుగమ్మాయిలకు అవకాశాలు చాలా తక్కువ అనే కంప్లైంట్ ఎప్పటి నుంచో ఉంది. ఇది ఇప్పటికీ కొనసాగుతుందని చెబుతోంది యంగ్ హీరోయిన్ అనన్య నాగళ్ల. టాలీవుడ్‌లో తెలుగమ్మాయిలకు 20 శాతం మాత్రమే అవకాశాలు వస్తాయని..దాని కోసమే పదేళ్లు కొట్టుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తోంది. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇండస్ట్రీలో తెలుగు అమ్మాయిల పరిస్థితి ఎలా ఉంటుందో వివరించింది.

'తెలుగు అమ్మాయిలను చూస్తే గర్వంగా అనిపిస్తుంది. ఇండియాలో ఏ లాంగ్వేజ్ అమ్మాయికి అయినా ఇంత కష్టం ఉండదేమో. తెలుగులో మన వాళ్లకు 20 శాతం మాత్రమే అవకాశం ఉంటుంది. వందలో 80 సినిమాలకు పరభాష హీరోయిన్లనే తీసుకుంటారు. అదే మలయాళం, తమిళ్ తో పాటు ఇతర భాషల్లో చూస్తే.. అక్కడ లోకల్ అమ్మాయిలకే 80 శాతం అవకాశం ఇస్తారు. ఇలా ఎక్కడ చూసిన తెలుగు అమ్మాయిలకు 20 శాతం మాత్రమే చాన్స్ ఉంటుంది. ఇందులోనే తమ టాలెంట్‌ని నిరూపించుకోవాలి.

చిన్నప్పటి నంచి సినిమాలు చూసి ఇష్టం పెంచుకొని, పెరెంట్స్ ఒప్పించి ఇండస్ట్రీలోకి వస్తే.. ఈ 20 శాతం కోసమే పదేళ్లు కొట్టుకోవాలి. మిగతావాళ్లకి లోకల్‌తో పాటు మన దగ్గర కూడా 80 శాతం అవకాశాలు ఉంటాయి. అందుకే నాకు తెలుగు అమ్మాయిలను చూస్తే గర్వంగా ఉంటుంది. వాళ్లు మానసికంగా చాలా స్ట్రాంగ్‌గా ఉంటారు' అని అనన్య చెప్పుకొచ్చింది.

ఇక ఇదే ఇంటర్వ్యూలో పొట్టేల్ సినిమాకు గాను తనకు వచ్చిన స్పెషల్ జ్యూరీ గద్దర్ అవార్డు గురించి మాట్లాడుతూ.. ఇలాంటి అవార్డు తనకు వస్తుందని అసలు ఊహించలేదని చెప్పింది. 'అవార్డులు ప్రకటించిన రోజు నా మూడ్ బాగోలేదు. ఇంట్లో పడుకొని ఉన్నాను. లేవగానే.. పాజిటివ్ విషయం గురించి థింక్ చేస్తూ.. ఏదైనా అవార్డు వస్తే బాగుండు అనుకున్నాను. అయితే ఆ రోజు గద్దర్ అవార్డులు ప్రకటిస్తారనే విషయం కూడా నాకు తెలియదు.

బెడ్ రూం నుంచి హాల్‌లోకి రాగానే.. టీవీలో గద్దర్ అవార్డుల ప్రకటన న్యూస్ చూస్తూ.. 'ఇంత మంచి సినిమాలు చేస్తున్నా..నాక్కూడా వస్తే బాగుండు' కదా అని అన్నయ్యతో చెబుతున్నా..అంతలోనే నాకు పొట్టేల్ మూవీ నిర్మాత ఫోన్ చేసి'మన సినిమాకు అవార్డు వచ్చింది' అని చెప్పగానే షాక్ అయ్యాను. ఆరేళ్ల కెరీర్‌లో మీడియాతో పాటు ఇండస్ట్రీలో చాలా మంది సపోర్ట్ చేశారు. అందుకే నేను ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నాను' అని అనన్య చెప్పుకొచ్చింది.

# హీరోగా వర్కౌట్ కాలేదా? అందుకే మళ్లీ



సినిమా ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడం అంటే సాధారణమైన విషయం ఏం కాదు. స్టార్ హీరోల వారసులైనా సరే సరైన మూవీస్ చేస్తేనే నిలబడతారు. లేదంటే మెల్లగా సైడ్ అయిపోతారు. ఇదంతా ఇప్పుడు ఎందుకంటే తెలుగులో యాంకర్‌గా టాప్‌లో ఉండే ప్రదీప్.. గత కొన్నేళ్లుగా తన ప్రొఫెషన్‌ని పక్కనబెట్టి హీరోగా ప్రయత్నాలు చేశాడు. కానీ పెద్దగా వర్కౌట్ కాలేదు. దీంతో ఎక్కడైతే మొదలుపెట్టాడో అక్కడికే వచ్చేశాడు.

యాంకర్‌గా ప్రదీప్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. చాలా ఏళ్ల నుంచి ఛానల్‌తో డ్యాన్స్, కామెడీ షోలకు యాంకరింగ్ చేస్తూ వచ్చాడు. ఇవి చేస్తూనే అత్తారింటికి దారేది, 100% లవ్ తదితర చిత్రాల్లో సహాయ పాత్రల్లో కనిపించాడు. కొన్నాళ్ల తర్వాత మంచి గుర్తింపు రావడంతో హీరోగా ప్రయత్నిద్దామని '30 రోజుల్లో ప్రేమించడం ఎలా?' అనే సినిమాతో హీరోగా మారాడు. ఈ మూవీలో ఒక్క పాట తప్పితే సినిమా పెద్దగా ఆడలేదు. దీంతో చాలా గ్యాప్ తీసుకుని 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' అనే చిత్రంతో వచ్చాడు.

కొన్ని నెలల క్రితం థియేటర్లలో రిలీజైన ఈ సినిమా కూడా ప్రదీప్‌కి హీరోగా అదృష్టం తీసుకురాలేకపోయింది. దీంతో ఆలోచనలో పడిపోయాడు. తనకు తెలిసిన యాంకరింగ్ మళ్లీ మొదలుపెట్టేశాడు. 'కుక్ విత్ జాతిరత్నాలు' పేరుతో ఈ వీకెండ్ నుంచి ప్రారంభం కాబోతున్న కామెడీ వంట షోకి యాంకరింగ్ చేయబోతున్నాడు. ఈ మేరకు ప్రోమో రిలీజ్ చేశారు. తమిళంలో ఇదివరకే హిట్టయిన 'కుక్ విత్ కోమలి' అనే షో దీనికి స్ఫూర్తి. ఇందులో యష్మీ, సన్నీ, బాబా మాస్టర్, రీతూ చౌదరి, ఇమ్మాన్యుయేల్, దీక్షా పంత్, హరి, సీరియల్ నటుడు ప్రభాకర్, ముక్కు అవినాష్ ఉన్నారు.

ప్రదీప్ మళ్లీ యాంకరింగ్ వైపు రావడం బట్టి చూస్తే హీరోగా పెద్దగా వర్కౌట్ కాలేదని రియలైజ్ అయినట్లు ఉన్నాడు. బహుశా అందుకే మళ్లీ షోలు చేయడం మొదలుపెట్టాడని అనిపిస్తోంది. ప్రదీప్ అనే కాదు సుడిగాలి సుధీర్ కూడా గతంలో ఇలానే రెండు మూడు సినిమాల్లో హీరోగా చేశాడు. కాకపోతే వీటిలో 'గాలోడు' అనే మూవీ తప్పితే మిగతావన్నీ ఆడలేదు. దీంతో ఎప్పటిలానే యాంకరింగ్ చేసుకుంటూ ఎంటర్‌టైన్ చేస్తున్నాడు.




# నీరజ్ 'టాప్' త్రో

నా ప్రదర్శనతో సంతృప్తిగా ఉన్నా. జావెలిన్ విసరడానికి ముందు నా రనప్ వేగంగా ఉంది. దాన్ని అదుపు చేయలేకపోయా. అయినా ఫలితం ఆనందాన్నిచ్చింది. మరో నాలుగు రోజుల్లో జరగనున్న ఓస్ట్రావా గోల్డెన్ స్పైక్ అథ్లెటిక్ మీట్‌లో పాల్గొననున్నా. అందుకే కాస్త విశ్రాంతి అవసరం. 90 మీటర్ల మార్క్ దాటిన తర్వాత సగం ఒత్తిడి దూరమైనట్లు అనిపించింది. ఇక నిలకడగా అదే దూరాన్ని కొనసాగించడంపై దృష్టి పెడతా. అయితే పోటీ జరిగే రోజు పరిస్థితులు, వాతావరణం, శరీర తీరును బట్టి ప్రదర్శనలో మార్పులు రావడం సహజం. అంతర్జాతీయ పోటీల్లో నిలకడగా 90 మీటర్ల దూరాన్ని కొనసాగించాలంటే మరింత దృఢంగా ఉండాలి. దాని కోసం సాధన కొనసాగిస్తా. జావెలిన్ విసిరే సమయంలో నియంత్రణ ముఖ్యం. శిక్షణ సమయంలో దానిపై దృష్టి సారిస్తా. ప్రదర్శనలో చిన్న చిన్న లోపాలు జరుగుతూ ఉంటాయి. వాటిని సరిదిద్దుకోవాల్సిన అవసరముంది. ఈ సీజన్‌లో మరిన్ని పోటీల్లో పాల్గొననున్నా. అందుకే నిలకడగా మెరుగైన ప్రదర్శన చేయాలనుకుంటున్నా. టోక్యో ఒలింపిక్స్‌లో పసిడి పతకం సాధించినప్పటి నుంచి దేశంలో జావెలిన్ త్రోకు ఆదరణ మరింత పెరిగింది. ఇప్పుడు నీరజ్ చోప్రా క్లాసిక్ ఈవెంట్ నిర్వహిస్తుండటం చాలా ఆనందంగా ఉంది. భవిష్యత్తులో ఇది మరింత పెద్ద స్థాయికి చేరడం ఖాయం. నీరజ్ చోప్రా

**పారిస్:** భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా పారిస్ డైమండ్ లీగ్ టైటిల్ కైవసం చేసుకున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి దాటాక జరిగిన ఈ మీట్‌లో నీరజ్ జావెలిన్‌ను 88.16 మీటర్ల దూరం అగ్ర స్థానంలో నిలిచాడు. రెండేళ్లలో నీరజ్‌కు ఇదే తొలి డైమండ్ లీగ్ టైటిల్ కాగా... 90 మీటర్ల మార్క్ దాటకుండానే భారత స్టార్ నంబర్‌వన్‌గా నిలవడం విశేషం. జర్మనీకి చెందిన జులియన్ వెబర్ 87.88 మీటర్ల దూరంతో రెండో స్థానంలో నిలిచాడు. బ్రెజిల్‌కు చెందిన లూయిజ్ మారిసియో డా సిల్వా 86.62 మీటర్ల దూరంతో మూడో స్థానం దక్కించుకున్నాడు. తొలి ప్రయత్నంలోనే అత్యుత్తమ ప్రదర్శన చేసిన నీరజ్... ఆ తర్వాత రెండో ప్రయత్నంలో జావెలిన్‌ను 85.10 మీటర్లు విసిరాడు... ఆ తర్వాత మూడు సార్లు ఫౌల్ చేసిన భారత అథ్లెట్... ఆఖరి ప్రయత్నంలో 82.89 మీటర్ల దూరం నమోదు చేసుకున్నాడు. కేషార్న్ వాల్‌కాట్ (81.66 మీటర్లు; ట్రినిడాడ్, టొబాగో) నాలుగో స్థానం దక్కించుకోగా... రెండుసార్లు ప్రపంచ చాంపియన్ అండర్సన్ పీటర్స్ (80.29 మీటర్లు; గ్రెనడా), జూలియన్ యోగో (80.26 మీటర్లు; కెన్యా) వరుసగా ఐదో, ఆరో స్థానాల్లో నిలిచారు.

**సీజన్‌లో తొలి టైటిల్...**

భారత అథ్లెటిక్స్ గతిని మార్చిన నీరజ్ ఈ సీజన్‌లో తొలి టైటిల్ ఖాతాలో వేసుకున్నాడు. చివరిసారిగా 2023లో లుసానే డైమండ్ లీగ్‌లో విజేతగా నిలిచిన నీరజ్... ఆ తర్వాత ఈ రెండేళ్లలో బరిలోకి దిగిన ఆరు డైమండ్ లీగ్‌ల్లో రెండో స్థానానికే పరిమితమయ్యాడు. పారిస్ డైమండ్ లీగ్‌లో చివరిసారిగా 2017లో పోటీపడిన నీరజ్... జూనియర్ ప్రపంచ చాంపియన్‌గా బరిలోకి దిగి ఐదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం నెగ్గిన భారత జావెలిన్ త్రోయర్... 2024 పారిస్ ఒలింపిక్స్‌లో రజత పతకం గెలుచుకున్నాడు. గత నెలలో జరిగిన దోహా డైమండ్ లీగ్‌లో 90 మీటర్ల మార్క్ దాటిన ఈ హర్యానా త్రోయర్... దూరంతో పాటు ఫిట్‌నెస్‌పై కూడా దృష్టి పెట్టాడు. ఈ నెల 24 నుంచి జరగనున్న గోల్డెన్ స్పైక్ అథ్లెటిక్ మీట్‌లో పాల్గొననున్న 27 ఏళ్ల నీరజ్... ఆ తర్వాత భారత్‌లో తొలిసారి నిర్వహిస్తున్న అంతర్జాతీయ జావెలిన్ త్రో ఈవెంట్ 'నీరజ్ చోప్రా క్లాసిక్'లో పాల్గొననున్నాడు. బెంగళూరు వేదికగా వచ్చే నెల 5న ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌కు ప్రపంచ అథ్లెటిక్స్ సమాఖ్య 'ఎ' కేటగిరీ గుర్తింపునిచ్చింది.









## భారత్‌తో టెస్టు:

# ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ ఇలా.. !

**లీడ్స్:** భారత్‌తో జరుగుతున్న తొలి టెస్టులో ఇంగ్లండ్ తన మొదటి ఇన్నింగ్స్‌లో 465 పరుగుల వద్ద ఆలౌటైంది. ఆదివారం మూడో రోజు ఆటలో 100.4 ఓవర్‌లో ఇంగ్లండ్ తన తొలి ఇన్నింగ్స్ ముగించింది. ఇంగ్లండ్ ఆటగాళ్లలో ఓలీ పోప్(106)సెంచరీతో మెరవగా, హారీ బ్రూక్(99) పరుగు దూరంలో సెంచరీ కోల్పోయాడు. ప్రసిద్ధ్ కిష్ణ వేసిన ఓవర్‌లో శార్దూల్ ఠాకూర్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు బ్రూక్. పరుగు దూరంలో శతకం కోల్పోవడంతో నిరాశగా పెవిలియన్ చేరాడు బ్రూక్.

అయితే అంతకుముందు ఓపెనర్ బెన్ డకెట్(62) హాఫ్ సెంచరీతో ఇంగ్లండ్‌కు మంచి ఆరంభాన్ని అందించాడు. పోప్‌తో కలిసి 122 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యాన్ని అందించాడు. ఆపై జో రూట్ (28)తో కలిసి పోప్ మరో 80 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో ఇంగ్లండ్ పుంజుకుంది. అదే ఊపును కొనసాగించిన పోప్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇది పోప్‌కు టెస్టుల్లో 9వ సెంచరీగా నిలిచింది.

ఇదిలా ఉంచితే, జెమీ స్మిత్(40), క్రిస్ వోక్స్(38), బ్రైడన్ కార్స్(22)లు ఫర్వాలేదనిపించడంతో ఇంగ్లండ్ 450 పరుగుల మార్కును దాటింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ ఆరు పరుగుల వెనుకబడి ఉంది.

**బుమ్రాకు ఐదు వికెట్లు**

ఈ మ్యాచ్‌లో భారత స్టార్ బౌలర్ బుమ్రా ఐదు వికెట్లు సాధించాడు. ఇంగ్లండ్ఓపెనర్లు క్రావ్లె, డకెట్,జో రూట్, క్రిస్ వోక్స్, జోష్ టంగ్ వికెట్లను బుమ్రా తీశాడు. టెస్టుల్లో బుమ్రా ఐదు వికెట్ల మార్కును చేరడం ఇది 14వ సారి. ఇక బుమ్రాకు తోడుగా ప్రసిద్ధ్ మూడు వికెట్లు సాధించగా, మహ్మద్ సిరాజ్ రెండు వికెట్లతో రాణించాడు.

**వర్షం వల్ల ముందే ముగిసిన ఆట.. పూర్తి వివరాలు**

టీమిండియా ఇంగ్లండ్ మధ్య తొలి టెస్టు మూడో రోజు ఆటకు వర్షం ఆటంకం కలిగించింది. దీంతో నిర్ణీత సమయం కంటే కాస్త ముందుగానే అంపైర్లు ఆటను నిలిపివేశారు. ఆదివారం నాటి మూడో రోజు ఆట పూర్తయ్యేసరికి భారత్ 23.5 ఓవర్లు ఆడి రెండు వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది. అంతకు ముందు ఇంగ్లండ్ 465 పరుగులకు ఆలౌట్ అయింది. ఫలితంగా.. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకొని ప్రస్తుతం టీమిండియా ఇంగ్లండ్ కంటే 96 పరుగుల ఆధిక్యంలో ఉంది.

కాగా భారత్ ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా శుక్రవారం మొదటి టెస్టు ఆరంభమైన విషయం తెలిసిందే. లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆతిథ్య ఇంగ్లండ్ తొలుత బౌలింగ్ ఎంచుకోగా.. గిల్ సేన తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగులకు ఆలౌట్ అయింది.

భారత తొలి ఇన్నింగ్స్‌లో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (101), కెప్టెన్ శుబ్‌మన్ గిల్ (147)లతో పాటు.. వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ (134) సెంచరీతో చెలరేగాడు. మిగతా వారిలో ఓపెనర్ కేఎల్ రాహుల్ (42) ఒక్కడే చెప్పుకోదగ్గ స్కోరు చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జోష్ టంగ్, కెప్టెన్ బెన్ స్టోక్స్ నాలుగేసి వికెట్లు కూల్చగా.. షోయబ్ బషీర్, బ్రైడన్ కార్స్ ఒక్కో వికెట్ తీశారు.

ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ టీమిండియాకు దీటుగా బదులిచ్చింది. ఓపెనర్ బెన్ డకెట్ (62) అర్ధ శతకంతో రాణించగా.. ఓలీ పోప్ (106) శతక్కొట్టాడు. మరోవైపు.. హ్యారీ బ్రూక్ 99 పరుగులతో రాణించాడు. మిగతా వాళ్లలో జేమీ స్మిత్ 40, క్రిస్ వోక్స్ 38 పరుగులతో ఆకట్టుకున్నారు. ఫలితంగా ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 465 పరుగులు చేసింది.

భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా ఐదు వికెట్లతో చెలరేగగా.. ప్రసిద్ కృష్ణ మూడు, సిరాజ్ రెండు వికెట్లు దక్కించుకున్నారు. ఈ క్రమంలో ఆరు పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన టీమిండియా మూడో రోజు ఆట ముగిసే సరికి మొత్తంగా 96 పరుగుల లీడ్‌లో ఉంది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (4) ఈసారి నిరాశపరచగా.. వన్‌డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ 30 పరుగులు చేశాడు. ఓపెనర్ కేఎల్ రాహుల్ 47, కెప్టెన్ గిల్ 6 పరుగులతో క్రీజులో ఉన్నారు.







# జస్ప్రీత్ బుమ్రా.. వసీం అక్రమ్ రికార్డు బద్దలు

ప్రపంచ క్రికెట్‌లో ప్రస్తుతం తనను మించిన బౌలర్ లేడని టీమిండియా పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా మరోసారి నిరూపించుకున్నాడు. లీడ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న మొదటి టెస్టు రెండో రోజు ఆటలో బుమ్రా నిప్పులు చెరిగాడు. మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ వంటి సహచర పేసర్లు తేలిపోయిన చోట.. బుమ్రా తన బౌలింగ్ స్కిల్‌తో ఆకట్టుకున్నాడు.పిచ్, పరిస్థితులతో సంబంధం లేకుండా అతడు ప్రతి బంతికి వికెట్ తీసేలా అత్యంత ప్రమాదకారిగా కనిపించాడు. భారత్ పడగొట్టిన మూడు వికెట్లు కూడా బుమ్రా తీసినవే కావడం గమనార్హం. జాక్ క్రాలీ, బెన్ డకెట్, జో రూట్ వంటి కీలక వికెట్లు పడగొట్టి భారత్‌ను గేమ్‌లో ఉంచాడు. ఈ క్రమంలో బుమ్రా ఓ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు.

**వసీం అక్రమ్ రికార్డు బ్రేక్..**

సేనా(సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన ఆసియా బౌలర్‌గా బుమ్రా చరిత్ర సృష్టించాడు. తొలి ఇన్నింగ్స్‌లో బెన్ డకెట్‌ను ఔట్ చేసిన అనంతరం ఈ రికార్డును బుమ్రా తన ఖాతాలో వేసుకున్నాడు. బుమ్రా ఇప్పటివరకు సేనా దేశాల్లో 148 వికెట్లు పడగొట్టాడు. ఈ రికార్డు గతంలో వసీం అక్రమ్(146) పేరిట ఉండేది. తాజా ఇన్నింగ్స్‌తో అక్రమ్ ఆల్‌టైమ్ రికార్డును బుమ్రా బ్రేక్ చేశాడు.

**సెనా దేశాల్లో బుమ్రా రికార్డు**

**ఆస్ట్రేలియా- 12 మ్యాచ్‌లు- 64 వికెట్లు**

**ఇంగ్లాండ్ 10 మ్యాచ్‌లు- 39 వికెట్లు**

**న్యూజిలాండ్- 2 మ్యాచ్‌లు- 6 వికెట్లు**

**దక్షిణాఫ్రికా- 8 మ్యాచ్‌లు- 38 వికెట్లు**

**సెనా దేశాల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్లు**

**జస్ప్రీత్ బుమ్రా 147**

**వసీం అక్రమ్ 146**

**అనిల్ కుంబ్లే 141**

**ఇషాంత్ శర్మ 130**

# టీ20 ప్రపంచ కప్ 2026కు అర్హత సాధించిన కెనడా..

**టీ20 ప్రపంచ కప్ 2026కు కెనడా జట్టు అర్హత సాధించింది. శనివారం కింగ్ సిటీ వేదికగా జరిగిన అమెరికాస్ క్వాలిఫైయర్‌లో బహామాస్‌పై 7 వికెట్ల తేడాతో విజయం సాధించిన కెనడా.. వరల్డ్‌కప్ బెర్త్‌ను ఖారారు చేసుకుంది. పొట్టి ప్రపంపకప్‌నకు కెనడా క్వాలిఫై కావడం ఇదే రెండో సారి.**

అమెరికాస్ క్వాలిఫైయర్‌లో భాగంగా ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచ్‌లోనూ విజయం సాధించిన కెనడా.. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బహామాస్ కేవలం 57 పరుగులకే ఆలౌటైంది.

కెనడా బౌలర్లలో కలీం సానా, శివమ్ శర్మ తలా మూడు వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి పతనాన్ని శాసించగా.. అన్షూ పటేల్ రెండు వికెట్లు సాధించారు. అనంతరం 58 పరుగుల లక్ష్యాన్ని కెనడా కేవలం 5.3 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి చేధించింది. కెనడా బ్యాటర్లలో దిల్‌ప్రీత్ బజ్వా(36) ఆజేయంగా నిలిచి మ్యాచ్‌ను ముగించాడు.



**13వ జట్టుగా..** 2026 టీ 20 వరల్డ్ కప్‌లో 20 జట్లు బరిలోకి దిగనున్నాయి. ఈ మెగా టోర్నీ కోసం ఐసీసీ ఇప్పటికే 12 జట్లకు నేరుగా అర్హత కల్పించింది. ఆతిథ్య దేశ హోదాలో భారత్, శ్రీలంక క్వాలిఫై కాగా.. టీ20 వరల్డ్‌కప్2024 టాప్ 8లో నిలిచిన జట్లు ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, అఫ్ఘానిస్తాన్, దక్షిణాఫ్రికా, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, వెస్టిండీస్ నేరుగా అర్హత సాధించాయి. గత టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు అగ్రస్థానంలో నిలిచినప్పటికి ఆతిథ్య హోదాలో బరిలోకి దిగనుంది. అదే విధంగా టీ20 ర్యాంకింగ్స్ ప్రకారం న్యూజిలాండ్, పాకిస్తాన్, ఐర్లాండ్ కూడా క్వాలిఫై అయ్యాయి. . మిగిలిన 8 బెర్తులు వివిధ రీజియన్ల క్వాలిఫయింగ్ పోటీల ద్వారా భర్తీ చేయబడతాయి. అందులో ఇప్పుడు అమెరికాస్ క్వాలిఫైయర్స్ నుంచి 13వ జట్టుగా కెనడా అర్హత సాధించింది. యూరప్ క్వాలిఫైయర్స్, ఆఫ్రికా క్వాలిఫైయర్స్ నుంచి రెండేసి జట్లు చొప్పున క్వాలిఫై కానున్నాయి. ఈస్ట్ ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్స్ నుంచి మరో మూడు జట్లు ఈ మెగా టోర్నీలో అడుగుపెట్టనున్నాయి.